


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం 25 సెప్టెంబర్ 2026 | పేజీలు : 8


## బాసరలో పుష్కర ఏర్పాట్లపై కలెక్టర్ పరిశీలన



# మాతా శిశు సంరక్షణకు పెద్ద పీట



రిమ్స్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ప్రత్యేక వార్డులు

అగ్ని ప్రమాద మృతులకు టుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా

రిమ్స్‌ను సందర్శించి వైద్య సేవలు, భద్రతా ప్రమాణాలను సమీక్షించిన కలెక్టర్ రాజర్షిషా

బాదితులను పరామర్శించిన చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు

## హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి



ఓటరు జాబితా సమగ్ర సవరణ--2026లో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి సమర్పిస్తున్న ధ్రువపత్రాలను భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి హియరింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు.

## గ్రామపంచాయతీల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు

### గ్రామసభల్లో అవసరమైన పనులను గుర్తించాలి

### కలెక్టర్ కె.హరిత




**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పనులను గ్రామసభల ద్వారా గుర్తించి ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్‌తో కలిసి సంబంధిత

## కర్ర వినాయకున్ని పూజించిన కలెక్టర్

**బోసి గ్రామంలో కర్ర వినాయకునికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ప్రత్యేక పూజలు**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 24 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లా తానూరు మండలం బోసి గ్రామంలోని ప్రసిద్ధ కర్ర వినాయకుని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు పూజారులు, గ్రామస్తులు స్వాగతం పలికారు. స్థానిక శివాలయంలోని గణేశునికి, శివునికి పూజలు చేశారు. అనంతరం కలెక్టర్ కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వినాయక ఉత్సవాలు మొత్తం భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. పండుగలన్నీ కలిసి మెలసి జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 24 ,( ప్రజాజ్యోతి ).**గోదావరి పుష్కరాలకు బాసరకు వచ్చే భక్తులందరికీ అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ బాసరలో పుష్కరాల పనులను సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తుల పార్కింగ్, వీఐపీ, వీవీఐపీల పార్కింగ్, హెలిప్యాడ్ నిర్మించనున్న ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనాల రాకపోకల సామర్థ్యానికి అనుగుణంగా పార్కింగ్ స్థలాలను ఆయా మార్గాలవారీగా ఏర్పాటు చేయాలన్నారు. ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులన్నీ గడువులోగా పూర్తి చేయాలన్నారు. భక్తుల అవసరాల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. సంబంధిత అధికారులు అంతా పుష్కరాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలని చెప్పారు. అనంతరం నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఈఈ ఆర్ అండ్ బి సుభాష్, తహసీల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించింది

**బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నాం**

**బాధిత చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి స హకారం**

**ఘటనపై రాజకీయాలు చేయడం సరికాదు**

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రిమ్స్ ఆసుప త్రిలో జరిగిన అగ్ని ప్రమాదం నేపథ్యంలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీ సీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గురు వారం రిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. ప్రమాదం అనంతరం ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామ ర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని, వారి ఆరోగ్య ప రిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వైద్యులకు సూచించారు. ఈ విషాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని ఎమ్మెల్యే తెలిపా రు. సంబంధిత శాఖ మంత్రి తో మాట్లాడి, వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థి తిని సమీక్షించాలని సీఎం సూచించారని చెప్పారు. సీఎం ఆదేశాల మేర కు మంత్రి కూడా రిమ్స్ ఆసుపత్రిని సందర్శించి ఘటనపై అధికారు లను అడిగి వివరాలు తెలుసుకున్నారని పేర్కొన్నారు. ఇలాంటి విషాదకర ఘటన జరిగిన సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవాల్సింది పోయి ప్రతిపక్షాలు అనవసరంగా ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాద ని ఎమ్మెల్యే అన్నారు. బి ఆ ర్ ఎస్, బి ఆర్ఎస్ నాయకు లు నోటికి వచ్చిన విధంగా తప్పుడు సమాచారంతో ముఖ్యమంత్రి పై, రాష్ట్ర ప్ర భుత్వంపై నిందలు వేయ డం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనల సమయం లో మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబాలకు అండ గా నిలవాలని, రాజకీయ స్వలాభం కోసం బాధితుల ఆవేదనను రాజకీయ అంశంగా మార్చడం సరికాదని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యం, విద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్య తనిస్తూ పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఘట నలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించడంతో పాటు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.అలాగే అర్హత ఉన్న కుటుంబ సభ్యులకు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల కల్పనకు సంబంధించి మంత్రి తో మాట్లాడి, సాధ్యమైనంత మేరకు స హాయం అందించేందుకు కృ షి చేస్తామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షుడు నరేష్ జా దవ్, జిల్లా ప్రధాన కార్య దర్శి ఏనుగు లక్ష్మారెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షుడు పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నిమజ్జనంలో నిబంధనలు ఉల్లంఘిస్తేకఠినచర్యలు



**ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి**

**అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన డీజేలు, సౌండ్ సి స్టమ్‌లపై కేసులు**

**కచ్కంటి, భరంపూర్ గ్రామాల్లో డీజేలు, వాహనాలు సీజ్**

**30 పోలీస్ యాక్ట్, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు తప్పనిస రిగా పాటించాలి**

గణపతి నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాం ఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేం దుకు పోలీసులు పటిష్టమై న బందోబస్తు ఏర్పాటు చేసి నట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. నిమజ్జన కార్యక్రమాల సంద ర్భంగా అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేసి అధిక శబ్దంతో ప్రజలకు అసౌక ర్యం కలిగిస్తూ, ప్రజా ప్రశాంతతకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 23న కచ్కంటి గ్రామంలో గణపతి నిమజ్జన బందోబస్తు సందర్భంగా అనుమతి లేకుండా వాహనంలో డీజే సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసి అధిక శబ్దంతో వినియోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసు సిబ్బంది ఫిర్యాదు మేరకు డీజే యజమాని వావల్కర్ కళ్యాణ్, యాదవ్ పై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి చట్టపరమై న చర్యలు చేపట్ట్టారు. తలమడుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని భరంపూర్ గ్రామంలో గణపతి నిమజ్జన ఉత్సవాల సందర్భంగా రెండు గణపతి మండపాల మధ్య డీజే సౌండ్‌పై పోటీ ఏర్పడి, గొడ వలకు దారితీసే పరిస్థితులు ఏర్పడినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఆదేశాలను ఉల్లం ఘిస్తూ డీజేలు నిర్వహి స్తున్న ముగ్గురిపై కేసు నమో దు చేసి, రెండు డీజే సౌండ్ సిస్టమ్‌లతో పాటు బొలెరో మ్యాక్స్ వాహనా న్ని సీజ్ చేశారు.గణపతి నిమ జ్జన ఉత్సవాల సంద ర్భంగా డీజేలు ఏర్పాటు చేయాలంటే ముంద స్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని డీ ఎస్పీ స్పష్టం చేశారు. 30 పోలీస్ యాక్ట్, సుప్రీంకోర్టు మార్గ దర్శకాలను ఉల్లంఘి స్తూ అధిక శబ్దంతో డీజేలు నిర్వహించడం, పోలీసుల సూచనలు పాటించక పోవడం, ఇతర మండపాలతో పోటీకి దిగడం లేదా గొడవ లకు దారితీసే విధంగా వ్యవహరించడం వంటి చర్యలను ఉపేక్షించబోమని తెలిపారు. ప్రజ లందరూ పోలీసులకు సహకరిస్తూ గణపతి నిమజ్జన కార్యక్రమాలను భక్తి భావంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, నిబంధన లు ఉల్లంఘిం చేవారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# మాతా శిశు సంరక్షణకు పెద్ద పీట

**రిమ్స్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ప్రత్యేక వార్డులు**

**అగ్ని ప్రమాద మృతులకు టుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా**

**రిమ్స్‌ను సందర్శించి వైద్య సేవలు, భద్రతా ప్రమాణాలను సమీక్షించిన కలెక్టర్ రాజర్షిషా**

**బాదితులను పరామర్శించిన చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు**







**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24,(ప్రజాజ్యోతి)**రిమ్స్ ఆసుపత్రిలో ఇటీవల నవజాత శిశువుల వార్డులో చోటుచేసుకున్న అగ్ని ప్రమాద ఘటన అత్యంత బాధాక రమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఇటువంటి ఘ టనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఆసుప త్రిలో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేస్తున్నా మని తెలిపారు. మాతా శిశు మరణాలను తగ్గించడం తో పాటు, నవజాత శిశువులకు అత్యుత్తమ వైద్య సేవలు స్థానికంగానే అందేలా రిమ్స్ లో ప్రత్యేక ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. గురువారం చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులతో కలిసి రిమ్స్‌ను సందర్శిం చిన కలెక్టర్, క్రిటికల్ కేర్ వా ర్డు, పీడియాట్రిక్స్ విభాగం, మొదటి అంతస్తులోని ఐసీ యూ వార్డుతో పాటు పలు విభాగాలను పరిశీలించారు. ఎయిమ్స్ వైద్యులతో కలిసి చిన్నారులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, సిబ్బంది పనితీరు, అత్యవ సరవైద్య సదుపాయాలను సమీక్షించారు. రిమ్స్ పీడి యాట్రిక్స్ విభాగంలో నవ జాత శిశువుల కోసం ఆధు నిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. తల్లులు, చిన్నారుల సౌకర్యార్థం మదర్ బెడ్స్‌తో పాటు ప్రత్యేక బెడ్లను ఏర్పాటు చే శామన్నారు. ఆక్సిజన్ లైనింగ్, బేబీ వార్మర్లు, సిపిఏపి సపోర్ట్, వెంటిలేటర్లు, ట్రాన్స్ పోర్ట్ ఇన్క్యు బేటర్ వంటి అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయని వివరిం చారు. మొత్తం 34 బెడ్లను ఏర్పాటు చేయగా, 23 బెడ్లకు డైరెక్ట్ ఆక్సిజన్ సదు పాయం, 11 బెడ్లకు సిపిఏపి సపోర్ట్ అందుబాటులో ఉందన్నారు. మాతా శిశు వైద్య నిపుణులు, పీడియా ట్రిషియన్లు, ప్రత్యేక శిక్షణ పొందిన స్టాఫ్ నర్సులు నిరంతరం అందుబాటులో ఉంటూ చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తారని తెలిపారు. రిమ్స్ అగ్ని ప్రమా దంలో మృతి చెందిన ఐదు గురు చిన్నారుల కుటుం బాలకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కులను అందజేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. బాధిత కుటుంబాల కు ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన సహా య సహకారాలను అందిస్తామని భరోసా ఇచ్చారు. అగ్ని ప్రమాద ఘటనపై సమగ్రంగా పరిశీలించేందు కు ప్రత్యేక మల్టీ డిసిప్లినరీ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసుపత్రిలోని భద్రతా ప్రమా ణాలను సమ గ్రంగా పరిశీలించి, లోపాలను గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు చేపడు తున్నామని పేర్కొన్నారు. రిమ్స్‌లో చికిత్స పొందుతున్న కొంతమంది చిన్నారులు కోలుకుని ఇప్పటికే డిశ్చార్జ్ అయ్యారని, మరికొందరు వైద్యుల నిరంతర పర్యవే క్షణలో ఆరోగ్యంగా, నిలకడగా ఉన్నారని కలెక్టర్ తెలిపారు. అత్యవసరంగా మెరుగైన వైద్యం అవసరమైన చిన్నారులను సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ద్వారా హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తు న్నట్లు చెప్పారు. బుధవారం రాత్రి 15 మంది చిన్నారుల్లో ఏడుగురిని హైదరాబాద్‌కు సురక్షితంగా తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షిస్తున్నా మని వివరించారు. మాతా శిశు సంరక్ష ణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, రిమ్స్‌లో వైద్య సేవల నాణ్యతతో పాటు భద్రతా ప్రమాణా లను మరింత మె రుగుపరుస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

**బాధిత కుటుంబాలను పరామర్శించిన చైల్డ్ రైట్స్ ప్రొటె క్షన్ కమిషన్ సభ్యులు**

రిమ్స్ అగ్ని ప్రమాద ఘట నపై రాష్ట్ర చైల్డ్ రైట్స్ ప్రొటె క్షన్ కమిషన్ సభ్యులు మరి పెల్లి చందన, ప్రేమలత అగర్వాల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్య క్తం చేశారు. చైల్డ్ రైట్స్ ప్రొటె క్షన్ కమిషన్ చైర్‌పర్సన్ సీ తా దయాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం వారు రిమ్స్‌ను సందర్శించి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బాధిత కు టుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్ర మాదంలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేతను వారు ప్రస్తావిం చారు. చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని మహిళా కమిషన్ నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు.అగ్ని ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరి పించాలని అధికారులను ఆదేశించినట్లు వారు పేర్కొ న్నారు. బాధిత కుటుంబా లకు మహిళా కమిషన్ తర ఫున పూర్తి అండగా ఉంటా మని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలె క్టర్ రాజేశ్వర్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, డీడబ్ల్యూఓ మిల్కా, బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్, వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మావల గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు

**పాల్గొన్న ఎస్పీ అఖిల్ మహా జన్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషా సతీష్ దంపతులు,మార్కెట్ కమి టీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి**

**మావల, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)** మావల వద్ద ఏర్పాటు చేసి న గణేష్ మండపంలో గురువారం ప్రత్యేక పూజా కా ర్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషా సతీష్ దంపతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మావల గ్రామ పెద్దలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం గణేష్ నిమజ్జన కార్యక్ర మంలో ఎస్పీ అఖిల్ మహా జన్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషా సతీష్ దంపతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి భక్తులతో కలిసి గుస్సాడి వేష ధారణలో పాల్గొ ని సందడి చేశారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో



భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి ఘనంగా వీడ్కోలు



పలికారు.

# నేరడిగొండలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

**నేరడిగొండ సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, గ్రామ ఉప సర్పంచ్ గులాబ్ సింగ్‌లతో కలిసి గురువారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, క్రీడా ప్రాధికార సంస్థ ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రామస్తులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# బాసరలో పుష్కర ఏర్పాట్లపై కలెక్టర్ పరిశీలన

**పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలి:**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**





**బాసర సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** గోదావరి పుష్కరాలకు బాసరకు వచ్చే భక్తులందరికీ అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ బాసరలో పుష్కరాల పనులను సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తుల పార్కింగ్, వీఐపీ, వీవీఐపీ ల పార్కింగ్, హెలిప్యాడ్ నిర్మించనున్న ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనాల రాకపోకల సామర్థ్యానికి అనుగుణంగా పార్కింగ్ స్థలాలను ఆయా మార్గాలవారీగా ఏర్పాటు చేయాలన్నారు. ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులన్నీ గడువులోగా పూర్తి చేయాలన్నారు. భక్తుల అవసరాల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. సంబంధిత అధికారులు అంతా పుష్కరాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలని చెప్పారు. అనంతరం నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఈఈ ఆర్ అండ్ బి సుభాష్, తహసీల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 24 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూముల రీ సర్వే ప్రక్రియపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇప్పటివరకు పూర్తయిన రీ సర్వే వివరాలు, పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న 16 సర్వే యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ, 16 ప్రత్యేక బృందాల ద్వారా సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతి సర్వే బృందంలోని సిబ్బంది సమన్వయంతో, నిర్దేశిత విధానాలను పాటిస్తూ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. భూమి యజమాని, సరిహద్దు భూముల రైతుల సమక్షంలో సర్వే నిర్వహించి, ఎటువంటి వివాదాలకు తావులేకుండా ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సర్వే నిర్వహించే తేదీ, సమయానికి సంబంధించిన సమాచారాన్ని ముందుగానే సంబంధిత రైతులకు తెలియజేయాలని సూచించారు. అలాగే, గ్రామాల వారీగా సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయడంతో పాటు ఖచ్చితమైన మ్యాపులను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రీ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరిస్తూ, నిర్దేశిత లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఏ.డీ. ల్యాండ్ సర్వే రికార్డ్స్ విఠల్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి, ప్రజా సమస్యలపై అధికారులతో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమీక్ష





**సోన్, సెప్టెంబర్24(ప్రజా జ్యోతి):** సోన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతులు, ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. మండలంలోని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బోరిగామలో వైభవంగా గణపతి పూజలు..

**--పాల్గొన్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్**





**నేరడిగొండ, సెప్టెంబర్ 24( ప్రజాజ్యోతి):** మండలంలోని బోరి గామ గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. గ్రామస్తుల ప్రత్యేక ఆహ్వానం మేరకు రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ గురు వారం బోరిగామలోని పూజా మండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బలరాం జాదవ్ మాట్లాడుతూ.. స్వామివారి కృపాకటాక్షాలతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, బోరిగామ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం ఆయన గ్రామస్తులు, యువకులతో కలిసి ఆధ్యాత్మిక పాటలకు ఉత్సాహంగా నృత్యం చేస్తూ అందరిలో జోష్ నింపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినేష్, గ్రామ పెద్దలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబానికి ఆర్థిక భరోసానివ్వాలి



**సోనాల, సెప్టెంబర్ 24 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండలంలోని ఘనపూర్ గ్రామానికి చెందిన జాదవ్ సూసింద్ అనే కౌలురైతు గత కొన్ని రోజుల క్రితం సాగు చేస్తున్నా పంట పొలం లోనే పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న తో పాటు షారుక్ కలిసి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని కలిసి వాస్తవ ఆర్థిక స్థితిగతులపై కుటుంబ సభ్యుల నుండి సమాచారం తీసుకుంటూ, తాను తీసుకున్న కౌలు భూమి 4 ఎకరాల భూమిని కౌలుకి తీసుకొని వ్యవసాయం చేస్తున్నా సందర్భంలో తను సాగుచేస్తున్న పంట భూమిలో పత్తికట్టే తీస్తున్న క్రమంలో పంటలకు అయినా ఖర్చులకి మరియు గత ఏడాదిలో ఆశించినంత పంట దిగుబడి రాక వారి కుటుంబ సభ్యుల ద్వారా సమాచారాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. వాస్తవంగా గత సంవత్సరం ఆగస్టు 16 నుండి నవంబర్ 04 వరకు కురిసిన అతి భారీ వర్షాలకి పంటాం తాయు ఎదుగకుండా మరొక పక్క ప్రకృతి విపత్తుల ద్వారా పంటలకి అధిక వర్షపాతలు నమోదు కావడంతో తాను సాగుచేసిన పంట భూమిలో ఆశించినంత పంట దిగుబడి రానందున మరియు ఈ ఖరీఫ్‌లో ఆశించినంత పంట ఎదుగుదల లేకపోవడంతో మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.. ఈ యొక్క కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జీవో నంబర్ 194 ప్రకారంగా ఆరు లక్షల రూపాయల పరిహారంతో పాటు ఈ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే విదంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్ర మంలో కిసాన్ మిత్ర ఫీల్డ్ కోఆర్డినేటట్ షారుక్, సునీల్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## కుచులాపూర్‌లో ఘనంగా పోషణ మాసం



**బోథ్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)**బోథ్ మండలంలోని కుచులాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా వివిధ రకాల ఆకు కూరలు, కూరగాయలు, పప్పులు, గుడ్లు, పండ్లు పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం మూలంగా ఆరోగ్యకరమైన కుటుంబాల సమాజాన్ని నిర్మించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, మైలి నారాయణ, ఉప సర్పంచ్ అరుణ్ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ, నరసమ్మ, సూపర్వైజర్ మౌనిక, ఎంపీపీ ఎస్ స్కూల్ చైర్మన్, ప్రమీల, హెచ్ఎం సంధ్యారాణి, రణధీర్, దీపిక, లక్ష్మి రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడలేని మోదీ రాజీనామా చేయాలి

ఎన్నికల సంఘంపై వస్తున్న ప్రశ్నలకు ప్రధాని సమాధానం చెప్పాలి

ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల,24, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడలేని ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని ప్రజలు ప్రశ్నిస్తున్న వేళ ఈ పరిస్థితికి బాధ్యత ఎవరిదని ఎంపీ వంశీకృష్ణ ప్రశ్నించారు. ఎన్నికల సంఘం రాజ్యాంగ బద్ధమైన స్వతంత్ర సంస్థగా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు, ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటర్ల అర్హతలకు సంబంధించిన అంశాలపై ఎన్నికల సంఘం ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సంఘం ప్రధాని నరేంద్ర మోదీకి జవాబుదారీనా.. లేక రాజ్యాంగానికి, దేశ ప్రజలకు జవాబుదారీనా అని వంశీకృష్ణ ప్రశ్నించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్న ఆయన.. ఓటర్ల జాబితాలో మార్పులు, పేర్ల తొలగింపు వంటి అంశాలపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పూర్తి పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉందన్నారు.ఓటు హక్కును కాపాడటం అంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడటమేనని ఎంపీ అన్నారు. కోట్లాది మంది ఓటర్లకు సంబంధించిన ప్రశ్నలు తలెత్తుతున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం నిలిచేలా ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వం ప్రతి అంశాన్ని పారదర్శకంగా వివరించాలని కోరారు. ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నప్పుడు మౌనం సమాధానం కాదని, ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ పై తన బాధ్యతను స్పష్టం చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిమాండ్ చేశారు.

## నిమజ్జనానికి తరలివెళ్లిన గణనాథులకు జెండా ఊపి స్వాగతం



**మంచిర్యాల, 24,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** సీసీసీ నస్పూర్‌లో గురువారం గణేష్ నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులకు హిందూ ఉత్సవ సమితి వేదిక వద్ద నస్పూర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ జెండా ఊపి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి కార్యదర్శి కర్ణకంటి రవీందర్, సతీష్ భవాని (కామాఖ్య దేవాలయం), నస్పూర్ లక్ష్మీ గణపతి దేవాలయం చైర్మన్ రఘుపతిరావు, రాజలింగం, శ్రీరామోజ్ రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు. గణనాథుల శోభాయాత్ర సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అంగరంగ వైభవంగా కొనసాగిన గణేశుడి శోభయాత్ర





జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం రోజున గణేశుడు శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది.తొమ్మిది రోజులు ఘనమైన పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు.పలు మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలం నిర్వహించారు. మహిళలు,యువతి యువకులు, చిన్నారులు నృత్యాలు చేస్తూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. చేరుకున్నాడు.పలు మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలం నిర్వహించారు. మండల కేంద్రంలో ని ఆర్యవైశ్య సంఘం మరియు వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలంలో మాదంశెట్టి భూమేష్ అండ్ బ్రదర్స్ పాల్గొని రూపాయలు 41 వేలకు లడ్డూను దక్కించుకున్నారు.ఆ గ గణనాథుడి వద్ద శోభాయాత్ర నిమజ్జనం కోసం వాహనాన్ని అలంకరించిన తీరు , మహిళలు, యువతీ యువకులు చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.శోభాయాత్ర అనంతరం సమీపంలోని చెరువులు గోదావరిలో గణేషుడిని నిమ్మజ్జనం చేశారు.భారీ వర్షం పడిన, కరెంట్ లేకపోయినా గణేశుడి శోభయాత్ర మాత్రం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగింది,శోభాయాత్ర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## ఐకే ఓసీ ప్రాజెక్ట్‌ను సందర్శించిన సింగరేణి డైరెక్టర్ పీపీ కె. వెంకటేశ్వర్లు



**మంచిర్యాల, 24,సెప్టెంబరు (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పర్యటనలో భాగంగా సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు గురువారం ఇందారం ఓపెన్‌కాస్ట్ (ఐకే ఓసీ) ప్రాజెక్ట్‌ను సందర్శించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ కార్యాలయంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సమక్షంలో గని అధికారులతో ప్రాజెక్టు ప్రణాళికను పరిశీలించి, ఉత్పత్తి, ఉత్పాదకత తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం గనిలోని పని ప్రదేశాలను సందర్శించి అక్కడ జరుగుతున్న కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. అవసరమైన యంత్రాలు, పనిముట్లను సమకూర్చుకొని నిరంతరాయంగా ఉత్పత్తి జరిగేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు కాంట్రాక్టు సమస్యలు, వర్షాల కారణంగా గత కొన్ని నెలలుగా వెనుకబడిన ఉత్పత్తి లక్ష్యాన్ని రానున్న రోజుల్లో అధిగమించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు.ఈ ఆర్థిక సంవత్సరానికి సంస్థ నిర్దేశించిన 15 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని అందరూ సమన్వయంతో, రక్షణకు అత్యంత ప్రాధాన్యమిస్తూ సాధించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జీఎం మునిగంటి శ్రీనివాస్‌తో పాటు ఐకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి. రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ రామకృష్ణ, మేనేజర్ (ఆపరేషన్స్) శంకర్, రక్షణ అధికారి మహేష్, సర్వేయర్ కె.వి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు బ్యాంకు సమ్మె..

ఖాతాదారులకు ఎస్‌బీఐ సూచనలు

వినియోగదారుల వాట్సాప్ లకు మెసేజ్ లు




**మంచిర్యాల, 24,సెప్టెంబరు (ప్రజా జ్యోతి):**యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ఆధ్వర్యంలో సెప్టెంబరు 28 నుంచి 30 వరకు మూడు రోజుల బ్యాంకు సమ్మెకు ప్రతిపాదన ఉన్న నేపథ్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తన ఖాతాదారులను అప్రమత్తం చేసింది. ఈ మేరకు ఎస్‌బీఐ నుంచి వినియోగదారుల వాట్సాప్ నంబర్లకు కస్టమర్ అడ్వైజరీ సందేశాలు పంపిస్తున్నారు.సమ్మె సమయంలో అత్యవసర బ్యాంకింగ్ సేవలను అందించేందుకు సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఎస్‌బీఐ తెలిపింది. అయితే సమ్మె తేదీలకు ముందుగానే ముఖ్యమైన బ్యాంకింగ్ లావాదేవీలను పూర్తి చేసుకోవాలని ఖాతాదారులకు సూచించింది.నగదు అవసరాల కోసం ఏటీఎంలు, ఏడబ్ల్యూడీఎంలను వినియోగించుకోవాలని, కస్టమర్ సర్వీస్ పాయింట్ల (సీఎస్‌పీ) సేవలను ఉపయోగించుకోవాలని కోరింది. అలాగే ఇంటర్నెట్ బ్యాంకింగ్, యోనో, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ తదితర డిజిటల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలని సూచించింది.సమ్మె కారణంగా వినియోగదారులకు కలిగే అసౌకర్యానికి ఎస్‌బీఐ విచారం వ్యక్తం చేస్తూ, ఖాతాదారుల సహకారాన్ని కోరింది.

# ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, స్వాతంత్ర సమరయోధుడు పోశెట్టి నివాళి గీతం ఆవిష్కరణ

**మంచిర్యాల, 24,సెప్టెంబరు (ప్రజా జ్యోతి):** ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట వీరుడు పోతుగంటి పోశెట్టి నివాళి గీతాన్ని గురువారం బెల్లంపల్లి స్థానిక సీపీఐ పట్టణ కార్యాలయంలో ఆయన కుమారుడు పోతుగంటి అశోక్ ఆవిష్కరించారు. పోశెట్టి 45వ వర్ధంతిని పురస్కరించుకుని తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ, బెల్లంపల్లిలో కమ్యూనిస్టు పార్టీకి బలమైన పునాది వేయడంలో పోతుగంటి పోశెట్టి కీలక పాత్ర పోషించారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీని బెల్లంపల్లికి తీసుకురావడంతో పాటు నాయకులను తీర్చిదిద్ది, కార్యకర్తలను సమీకరించి పార్టీని బలోపేతం చేశారని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో బెల్లంపల్లిలో సీపీఐ కంచుకోటగా ఎదిగిందన్నారు. ఆసిఫాబాద్ సమితికి మూడుసార్లు ఉపాధ్యక్షుడిగా, ఒకసారి అధ్యక్షుడిగా, చాకేపల్లికి వరుసగా నాలుగు సార్లు ఏకగ్రీవ సర్పంచ్‌గా పనిచేసి ప్రజలకు సేవలందించారని గుర్తుచేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల మనిషిగా వారి గుండెల్లో పోశెట్టి చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.పోశెట్టి పోరాట జీవితం, ప్రజా సేవ, కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన చేసిన కృషిని భావితరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో నివాళి గీతాన్ని రూపొందించినట్లు గీత




రచయిత, పోశెట్టి మనవడు పోతుగంటి భరత్ రుషి తెలిపారు. పోరాట యోధుడిగా పోశెట్టి ప్రదర్శించిన స్ఫూర్తి, ప్రజా నాయకుడిగా అందించిన సేవలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి, పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్, జిల్లా సమితి సభ్యుడు గుండా చంద్రమాణిక్యం, బీకేఎంయూ జాతీయ సమితి సభ్యుడు అక్కేపల్లి బాపు, ఎస్సీడబ్ల్యూ అసిస్టెంట్ సెక్రటరీ దాసరి తిరుపతిగౌడ్, ప్రజా నాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షుడు బొంకురి రామచందర్, నాయకులు స్వామిదాస్, ఇనుముల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ చేతుల మీదుగా 2 లక్షల నగదు పురస్కారం అందుకున్న కిష్టాపూర్ విద్యార్థిని

**జన్నారం,సెప్టెంబర్24(ప్రజాజ్యోతి)**జన్నారం మండలం కిష్టాపూర్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న రేండ్ల గూడ గ్రామానికి చెందిన లసెట్టి శ్వేత గత సంవత్సరం ఎస్ఎస్సి ఫలితాల్లో 582 మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానం సాధించడంతో హైదరాబాద్ సెంచరీ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా రూపాయలు రెండు లక్షల నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం అందుకున్నారు. ప్రస్తుతం ఆ విద్యార్థినిల శెట్టి శ్వేత ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ట్రిబుల్ ఐటీ మహబూబ్ నగర్ లో మొదటి సంవత్సరం చదువుతున్నది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ చేపట్టిన 2. 20 కోట్ల చదువుకో తెలంగాణ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన లసెట్టి శ్వేత జిల్లాలోనే ప్రథమ స్థానం నిలవడంతో తెలంగాణ గవర్నర్ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, మండలానికి గర్వకారణం అని అన్నారు. విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే కిష్టాపూర్ ఉన్నత పాఠశాల లక్ష్యమని,



రానున్న రోజుల్లో పాఠశాలను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపడానికి కృషి చేస్తామని అన్నారు. గవర్నర్ చేతుల మీదుగా పురస్కారమందుకున్న లశెట్టి శ్వేతను జిల్లా అదనపు కలెక్టర్ మరియు జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారి పి చంద్రయ్య ఐఏఎస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, మండల విద్యాధికారి బి రాజేందర్, గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ పాఠశాల ఏఏపిసి చైర్మన్ మంగ, పాఠశాల ఉపాధ్యాయులు జాడి మురళి,దాముక కమలాకర్,గుండి నరహరి శర్మ, వావిలాల వాసు, గోవర్ధన చారి, కొట్టే రాజన్న,బుచ్చిలింగయ్య, ప్రకాష్ బానవత్, నగేష్, మణెమ్మ,జ్యోతిశీల, అశోక్, కాంతయ్య, శ్రీనివాస్, రజిత రాణి, సుస్మిత, అజీమ్, స్వప్న,కృష్ణమూర్తి, రాజిరెడ్డి రాజేశ్వర్, ఆర్ శ్రీనివాస్, అనురాధ మరియు మండల ప్రజలు అభినందించారు

## రన్నింగ్ లో సత్తా చాటిన లిటిల్ హాన్స్ విద్యార్థి విశాల్

- రాష్ట్ర స్థాయికి ఎంపిక

**జన్నారం,సెప్టెంబర్24(ప్రజాజ్యోతి)** రన్నింగ్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. జన్నారం మండలంలోని రాఘవేంద్ర లిటిల్ హాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో 10వ తరగతి చదువుతున్న బాదావత్ విశాల్ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎదులాపురం శ్రీనివాస్, డీన్ హేమలత షిండే విశాల్‌ను శాలువాతో సన్మానించారు. మా పాఠశాల నుండి విద్యార్థి రాష్ట్ర స్థా



యికి ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందని, ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని వారు పిలుపునిచ్చారు.విశాల్ ఎంపిక పట్ల రాఘవేంద్ర గ్రూప్స్ చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, కరస్పాండెంట్ ఎర్ర సంపత్ హర్షం వ్యక్తం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యాకోర్సుల ఫ్యాకల్టీలకు దరఖాస్తులు ఆహ్వానం

**శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం ఎస్. అనిల్ కుమార్**



**మంచిర్యాల, 24,సెప్టెంబరు (ప్రజా జ్యోతి):**సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు, యువతులకు నిర్వహించే వృత్తి విద్యాకోర్సుల శిక్షణ కార్యక్రమాల కోసం శిక్షణ అనుభవం కలిగిన ఫ్యాకల్టీల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ గురువారం తెలిపారు.మహిళా సాధికారతే లక్ష్యంగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా వివిధ వృత్తి విద్యాకోర్సుల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన అ న్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో మహిళలు, యువతుల కోసం టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్ కోర్సుల్లో మూడు నెలల ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.ఈ ఏడాది నిర్వహించనున్న శిక్షణా తరగతుల్లో నాణ్యమైన శిక్షణ అందించేందుకు సంబంధిత కోర్సుల్లో నైపుణ్యం, అనుభవం కలిగిన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్. అనిల్ కుమార్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు అక్టోబర్ 3, 2026లోపు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని కోరారు. అభ్యర్థులు కనీసం 10వ తరగతి లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగి ఉండటంతో పాటు సంబంధిత వృత్తి కోర్సులో డిప్లొమా/సర్టిఫికెట్ లేదా ఒక సంవత్సరం వ్యవధి గల కోర్సు ఉత్తీర్ణత సర్టిఫికెట్ కలిగి ఉండాలి. అలాగే సంబంధిత రంగంలో కనీసం ఒక సంవత్సరం శిక్షణా అనుభవం కలిగి ఉండాలని తెలిపారు.ఎంపికైన అభ్యర్థులను ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సేవా సమితి నిర్వహించే శిక్షణా కార్యక్రమాల్లో అవసరాన్ని బట్టి పార్ట్‌టైమ్ ఫ్యాకల్టీలుగా నియమించనున్నట్లు డీజీఎం ఎస్. అనిల్ కుమార్ వెల్లడించారు.


## ఎన్ఎస్ఎస్ సేవా స్ఫూర్తితో సమాజ అభివృద్ధి




**మంచిర్యాల, 24,సెప్టెంబరు (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్--1 ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు ఎన్ఎస్ఎస్ లక్ష్యాలు, సేవా కార్యక్రమాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత పత్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రిజ్వానా బేగం మాట్లాడుతూ సమాజ సేవలో యువత చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. దేశ నిర్మాణంలో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని, సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, సేవా భావం పెంపొందుతాయని వివరించారు.అనంతరం విద్యార్థినులు జె. ప్రతిభ, ఒ. రేణుక జాతీయ సేవా పథకం లక్ష్యాలు, ఆశయాలను వివరిస్తూ ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొని విజయవంతం చేశారు.

# మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన కార్యవర్గం ప్రకటన


DR. KAVVAMPALLY SATYANARAYANA
M.L.A-MANAKONDUR
TPCC SC CELL CHAIRPERSON
APPOINTMENT ORDER


DR. KAVVAMPALLY SATYANARAYANA
M.L.A-MANAKONDUR
TPCC SC CELL CHAIRPERSON
APPOINTMENT ORDER

**మంచిర్యాల, 24,సెప్టెంబరు (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన కార్యవర్గాన్ని గురువారం ప్రకటించారు. ఇంతకుముందు జరిగిన నియామకాన్ని రద్దు చేస్తూ తాజాగా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు సిఫారసు మేరకు జిల్లా అధ్యక్ష పదవిని మినహాయించి మిగతా కమిటీని పీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్‌పర్సన్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రకటించారు.నూతన కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులుగా కొంగల నవీన్, కుంటాల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా అద్దూరి తిరుపతి, చిలుక మల్లేష్, మహంతి రంజిత్, జిల్లా కార్యదర్శులుగా బత్తుల వెంకటస్వామి, ఆర్నకొండ నరేష్, గజ్జెల్లి దయాకర్, శాతరాజు రమేష్, చిప్పకుర్తి లచ్చయ్య నియమితులయ్యారు.జిల్లా సంయుక్త కార్యదర్శులుగా లంకా భార్గవ్, అవునూరి రమేష్, జిల్లా అధికార ప్రతినిధిగా మడిపెల్లి స్వామి, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా సిరా దివాకర్ నియమితులయ్యారు. అలాగే దండేపల్లి మండల అధ్యక్షులుగా ఆరేపల్లి రమేష్, లక్షెట్టిపేట్ మండల అధ్యక్షులుగా లింగంపల్లి వెంకటేశం, లక్షెట్టిపేట్ టౌన్ అధ్యక్షులుగా గుత్తికొండ శ్రీధర్, మంచిర్యాల అధ్యక్షులుగా పత్తి తిరుపతి, హాజీపూర్ మండల అధ్యక్షులుగా జాడి విజమ్, నస్పూర్ అధ్యక్షులుగా పండుగ శ్రీనివాస్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన ఎస్సీ సెల్ కమిటీ సభ్యులందరికీ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.

# నేడు ప్రపంచ ఫార్మసిస్ట్ డే సందర్భంగా..

**ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర..**

**కష్టాల్లో ఫార్మాసిస్టుల జీవనం**




**మంచిర్యాల, 24, సెప్టెంబరు (ప్రజా జ్యోతి):**ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఫార్మాసిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న ప్రపంచ ఫార్మసిస్ట్ డే నిర్వహిస్తామని, ప్రజలకు సురక్షితమైన ఔషధ వినియోగంపై అవగాహన కల్పించడంతో పాటు ఫార్మాసిస్టుల సేవలను గుర్తించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.వైద్యుడు వ్యాధిని నిర్ధారించి చికిత్సను సూచిస్తే, ఆ చికిత్సలో కీలకమైన మందు సరైనదేనా, సరైన మోతాదులో ఉందా, ఎలా వినియోగించాలి, ఇతర మందులతో ఎలాంటి ప్రభావాలు ఉంటాయి వంటి అంశాలను పరిశీలించడంలో ఫార్మాసిస్టు ముఖ్యమైన బాధ్యత నిర్వహిస్తారని వివరించారు. టర్కీలోని ఇస్తాంబుల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ కౌన్సిల్ సమావేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న ప్రపంచ ఫార్మసిస్ట్ డే నిర్వహించాలని నిర్ణయించారని, 2010 నుంచి ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని క్రమబద్ధంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.భారతదేశంలో ఫార్మసీ విద్య, ఫార్మాసిస్టుల వృత్తిపరమైన ప్రమాణాలను నియంత్రించేందుకు చట్టబద్ధమైన వ్యవస్థ ఉందన్నారు. ఫార్మసీ చట్టం--1948 కింద ఏర్పడిన ఫార్మసీ కౌన్సిల్ వ్యవస్థ ఫార్మసీ విద్య ప్రమాణాలు, ఫార్మాసిస్టుల వృత్తిపరమైన రిజిస్ట్రేషన్ తదితర అంశాల్లో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బి.ఫార్మా, డి.ఫార్మా తదితర కోర్సుల ద్వారా ప్రతి సంవత్సరం వేలాది మంది విద్యార్థులు ఫార్మసీ విద్యను పూర్తి చేసి ఆరోగ్య రంగంలోకి ప్రవేశిస్తున్నారని పేర్కొన్నారు.ఫార్మాసిస్టు అంటే కేవలం మందుల ప్యాకెట్ తీసి రోగికి ఇచ్చే వ్యక్తి కాదని, వైద్యుల ప్రిస్క్రిప్షన్‌ను పరిశీలించడం, మందుల పేర్లు, మోతాదులు, గడువు తేదీలు తనిఖీ చేయడం, మందులను తగిన ఉష్ణోగ్రతలో భద్రపరచడం, రోగికి మందుల వినియోగ విధానాన్ని వివరించడం వంటి అనేక బాధ్యతలను నిర్వహిస్తారని తెలిపారు. ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి మందులను సమయానికి తీసుకోవడం, వైద్యుల సూచన లేకుండా మోతాదును మార్చకపోవడం, లక్షణాలు తగ్గాయని మందులను అకస్మాత్తుగా నిలిపివేయకపోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించగలరన్నారు.ప్రజల ఆరోగ్యానికి ఇంతటి సేవలు అందిస్తున్నప్పటికీ ఫార్మాసిస్టుల వృత్తి జీవితం సమస్యలకు అతీతంగా లేదన్నారు. ముఖ్యంగా కొన్ని ప్రైవేటు రంగాల్లో తక్కువ వేతనాలు, ఎక్కువ పని గంటలు, ఉద్యోగ భద్రతపై అనిశ్చితి, సిబ్బంది కొరత, అధిక పని ఒత్తిడి వంటి సమస్యలు ఉన్నాయన్నారు. ఆసుపత్రులు, మెడికల్ షాపులు అనేక సందర్భాల్లో 24 గంటలు పనిచేయాల్సి ఉండటంతో ఫార్మాసిస్టులు రాత్రి వేళల్లోనూ విధులు నిర్వహించాల్సి వస్తోందన్నారు.అత్యవసర పరిస్థితుల్లో వేగంగా మందులు అందించాల్సి ఉండటంతో పాటు, చిన్న పొరపాటు కూడా రోగి ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ఫార్మాసిస్టులు ఎంతో అప్రమత్తంగా పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. తగిన సిబ్బంది లేకపోతే ఒకే ఫార్మాసిస్టుపై అధిక పని భారం పడుతుందని, ఎక్కువసేపు నిలబడి పనిచేయడం, రోగులు, వారి బంధువుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం, మందుల లభ్యత, ధరలు, ప్రిస్క్రిప్షన్లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం వంటి బాధ్యతలు కూడా వారి రోజువారీ విధుల్లో భాగమన్నారు.ఫార్మసీ విద్యను పూర్తిచేసిన యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు, గౌరవప్రదమైన వేతనాలు, వృత్తిపరమైన ఎదుగుదలకు అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదే సమయంలో వైద్యుల సలహా లేకుండా మందులు వాడటం, ఒకరికి సూచించిన మందులను మరొకరు తీసుకోవడం, యాంటీబయాటిక్స్‌ను అవసరం లేకుండా వినియోగించడం వంటి స్వయంగా మందులు వేసుకునే విధానాన్ని ప్రజలు నివారించాలని సూచించారు. యాంటీబయాటిక్స్‌ను తప్పుగా ఉపయోగించడం వల్ల యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ సమస్య తీవ్రతరమవుతోందన్నారు.ఈ నేపథ్యంలో ప్రజలకు ఔషధాల సురక్షిత వినియోగంపై అవగాహన కల్పించడంలో ఫార్మాసిస్టులు మరింత కీలక పాత్ర పోషించాలని ఆళవందార్ వేణు మాధవ్ పేర్కొన్నారు. మందు సాధారణ వినియోగ వస్తువు కాదని, వైద్యుల సూచనలకు అనుగుణంగా ఉపయోగించాల్సిన ఆరోగ్య సాధనమని ప్రజలు గుర్తించాలని ఆయన సూచించారు.

## డీజే యజమాని పై కేసు నమోదు
## డీజే సిస్టంతో సహా వాహనం సీజ్



**జన్నారం,సెప్టెంబర్24 (ప్రజాజ్యోతి)**అనుమతి లేకుండా డిజె సౌండ్ సిస్టం పెట్టిన యజమాని మరియు సౌండ్ సిస్టం తో సహా వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్.ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జన్నారం మండలం మురుమడుగు గ్రామానికి చెందిన ముల్కల సంజీవ్ మురిమడుగు శ్రీరామ్ నగర్ కాలనీలో అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్ పెట్టినందుకు డిజె సౌండ్ సిస్టం తో సహా వాహనాన్ని సీజ్ చేసి ముల్కల సంజీవ్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు డీజేలు పెట్టవద్దని సూచించిన నియమాలు ఉన్నప్పటికీ టాటా ఏసీ ట్రాలీలో డిజె సౌండ్ సిస్టం అమర్చుకొని అత్యధిక శబ్దంతో ప్రజల ప్రశాంతతకు మరియు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా నడుపుతుండగా ముల్కల సంజీవ్ వద్ద డిజె సిస్టం నడపడానికి గల అనుమతి పత్రాలు లేనందున డీజే సిస్టంతో సహా టాటా ఏస్ వాహనం సీజ్ చేసి డీజే యజమాని ముల్కల సంజీవ్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టం పెట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగించినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఉదయ్ కిరణ్ హెచ్చరించారు

## వైభవంగా శ్రీ సమర్ధసాయి గణేష్ మహా అన్నదానం

**భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు**

**హాజరైన ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్**





**ఆసిఫాబాద్, సెప్టెంబరు 24 ప్రజా జ్యోతి** పట్టణంలోని బజార్‌వాడి పరిధి లోని హనుమాన్ టెంపుల్ ఆవరణలో శ్రీ సమర్ధసాయి గణేష్ మండలి ఆధ్వర్యంలో గురువారం మహా అన్నదాన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మున్సిపల్ చైర్మన్ ఆకాష్ వైస్‌చైర్‌పర్సన్ ఎం.డి.అహ్మద్ హాజరయ్యారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదా న్ని పంపిణీ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్‌చైర్‌పర్సన్ ఎం.డి.అహ్మద్‌లను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ సరస్వతి, కోవ లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ కోవ సాయినాథ్, నాయకులు, గణేష్ మండలి నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 24, సెప్టెంబరు (ప్రజా జ్యోతి):** ఓటరు జాబితా సమగ్ర సవరణ--2026లో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి సమర్పిస్తున్న ధ్రువపత్రాలను భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి హియరింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష సమావేశంను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని అన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు అనర్హులు, మరణించిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డూప్లికేట్ ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం గుర్తించి అవసరమైన సవరణలు చేపట్టాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు, చిరునామా మార్పులు, మరణించిన ఓటర్లు, డూప్లికేట్ నమోదులు తదితర అంశాలపై అభ్యంతరాలు లేదా సవరణలను నిర్ణీత గడువులో సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు తమ పార్టీల తరఫున బూత్ స్థాయి ఏజెంట్లు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం సవరించిన కార్యాచరణను దృష్టిలో ఉంచుకుని నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్--2026 ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, బూత్ స్థాయి అధికారుల సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు






## గ్రామసభల్లో అవసరమైన పనులను గుర్తించాలి

## కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పనులను గ్రామసభల ద్వారా గుర్తించి ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వి.బి.జి. రామ్‌జీ పథకం కింద 'వికసిత్ గ్రామపంచాయతీ' లక్ష్యంగా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి గ్రామసభల్లో తీర్మానాలు చేయాలని అన్నారు. జనాభా పెరుగుదల, గ్రామాల విస్తరణకు అనుగుణంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించాలని సూచించారు. ఈ పథకం కింద సుమారు 370 రకాల అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉందన్నారు. అంగన్‌వాడీ, గ్రామపంచాయతీ భవనాలు, అదనపు గదులు, వీఓ భవనాలు, పాఠశాలల్లో మరుగు దొడ్లు, ప్రహరీలు, మురుగు కాలువలు, నీటి కుంటలు, ఊట కుంటలు, పంట కుంటలు తదితర పనులను చేపట్టవచ్చని తెలిపారు. ప్రజలు, విద్యార్థుల అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఇప్పటికే మంజూరైన పనులను త్వరగా పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం గ్రామాల పారిశుధ్యం, స్వచ్ఛభారత్ మిషన్‌లో నిర్మించిన మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా ఏర్పాట్లు

**రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 24,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖలతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 1.80 లక్షల మంది రైతులకు సంబంధించి రైతు నమోదు, డిజిటల్ క్రాప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రైతు నమోదు ప్రక్రియను క్లస్టర్ల వారీగా చేపట్టి, రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. రైతుల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఖరీఫ్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో కొనుగోలు





చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గన్నీ సంచులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, హమాలీలు, రవాణా తదితర మౌలిక వసతులను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం తదితర నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ముందుగానే అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేసి, రైతులకు చెల్లింపులు నిర్ణీత సమయంలో వారి బ్యాంకు ఖాతాల్లో జమయ్యేలా పర్యవేక్షించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాక, తూకం, నిల్వ, లోడింగ్, అన్‌లోడింగ్, రవాణా, మిల్లులకు తరలింపు వంటి ప్రక్రియలను సంబంధిత శాఖల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన హమాలీలు, కార్మికుల లభ్యతను ముందుగానే నిర్ధారించి, కార్మికుల కొరతతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారం కోసం మర్డర్!



**ఒంటరి వృద్ధురాలే టార్గెట్..**

**బండరాయితో అంతం**

**హత్య తర్వాత మృతదేహాన్ని కట్టెల కింద దాచిన నిందితుడు**

**కేసు ఛేదన.. ముగ్గురు అరెస్ట్**

**ఆసిఫాబాద్, సెప్టెంబరు 24 ప్రజా జ్యోతి** బంగారు ఆభరణాల కోసం 80 ఏళ్ల వృద్ధురాలిని దారుణంగా హత్య చేసిన కేసును ఆసిఫాబాద్ పోలీసులు ఛేదించారు. ఒంటరిగా నివసిస్తున్న వృద్ధురాలిని సమీప బంధువే టార్గెట్ చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. హత్య అనంతరం ఆభరణాలను విక్రయించేందుకు సహకరించిన మరో ఇద్దరితో కలిపి ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ కేసు వివరాలను వెల్లడించారు. ఆసిఫాబాద్ మండలం బూరుగూడకు చెందిన మేకర్తి మల్లక్క (80) ఇంట్లో ఒంటరిగా నివసించేది. ఆమె వద్ద బంగారు ఆభరణాలు ఉన్న విషయాన్ని సమీప బంధువైన మేకర్తి ధనుంజయ్ (34) గమనించాడు వ్యక్తిగత అవసరాలకు డబ్బు కావడంతో ఆభరణాలను కాజేయాలని పథకం వేసిన అతడు.. తనను గుర్తిస్తుందనే భయంతో వృద్ధురాలిని హత్య చేయాలని నిర్ణయించినట్లు పోలీసులు తెలిపారు. రాత్రి ఇంటోకి.. బండరాయితో దాడి ఆగస్టు 30న రాత్రి 10.30 గంటల సమయంలో ధనుంజయ్ మల్లక్క ఇంట్లోకి ప్రవేశించాడు. బండరాయితో ఆమె తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం ఆమె చెవి కమ్మలను తీసుకున్నాడు. బీరువాను పగుల గొట్టి ఇంట్లోని విలువైన వస్తువుల కోసం వెతికాడు. మృతదేహాన్ని దాచేసి పరారీ హత్య విషయం బయటపడకుండా మృతదేహాన్ని మరో గదిలోకి తీసుకెళ్లి, వంట చెరకు కోసం తెచ్చుకున్న కర్రలతో కప్పి అక్కడి నుంచి పరారై నట్లు పోలీసులు తెలిపారు. బంగారం అమ్మేందుకు ఇద్దరి సాయం హత్య తర్వాత బంగారు చెవి కమ్మలను విక్రయించేందుకు నామేవత్ ప్రవీణ్ (22), రాపర్తి మహేష్ (28) సహకరించినట్లు దర్యాప్తులో తేలింది. మహేష్ ఆభరణాలను తన వద్ద ఉంచుకోగా, విక్రయం ద్వారా వచ్చిన నగదు ను ధనుంజయ్ పొందినట్లు పోలీసులు వెల్లడిం చారు. ఆధారాలతో పట్టుబడ్డ నిందితులు పోలీసు లు ముగ్గురిని అరెస్ట్ చేసి వారి నుంచి నాలుగు గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.1,500 నగదు, రక్తపు మరకలున్న బండరాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసును వేగంగా ఛేదించిన ఆసిఫాబాద్ డీఎస్పీ బి.అశోక్, టౌన్ సీఐ బి.రవికుమార్, ఏఎస్ఐ భోజ గౌడ్, కానిస్టేబుళ్లు ప్రేమ్‌కుమార్, శేషారావు, సాగర్‌ను ఎస్పీ నితికా పంత్ అభినందించారు.

# స్వచ్ఛతా హీ సేవాలో ఘనంగా అవగాహన ర్యాలీ




**సారంగాపూర్, సెప్టెంబర్ 24, ప్రజాజ్యోతి:** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా చించోలి(బి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ, ప్రసంగాలు, స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేతుల్లో స్టీల్ ప్లేట్లు, స్వచ్ఛత సందేశాలతో కూడిన బ్యానర్లు పట్టుకుని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. “పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం-- ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం” అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థుల ప్రదర్శనలు, నినాదాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వన్నెల సాయన్న మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో స్వచ్ఛతకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పాఠశాల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులు స్వచ్ఛతకు రాయబారులుగా మారి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్యాన్ని కాపాడాలని కోరారు. అనంతరం స్వచ్ఛత ప్రాముఖ్యతపై విద్యార్థుల ప్రసంగాలు నిర్వహించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోశెట్టి, వార్డు సభ్యుడు శంకర్, వీఎన్‌సీ వైస్ చైర్మన్ అరుణ్, ఏఎంసీ డైరెక్టర్ ముఖ్తార్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, వీఎన్‌సీ సభ్యులు రాజన్న యాదవ్, శంకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ. మునిందర్ రాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కే. రమేశ్, జె. శంకర్, వి. రవిరాజు, ఫిజికల్ డైరెక్టర్ అన్నపూర్ణ, సునీత, మహేశ్వర్, బాపయ్య, పోసాని తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. “పరిశుభ్రమైన పాఠశాల పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన సమాజం” అనే సందేశంతో కార్యక్రమం కొనసాగింది.

# మహిళా ఉద్యోగులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ వారి అభివృద్ధికి నిరంతరం ఏఐటీయూసీ కృషి చేస్తున్నది

## ౹శ్రీరాంపూర్ ఏరియా గుర్తింపు సంఘం నాయకులు
## ౹ఆర్కే-5 గనిలో ఏఐటీయూసీ మహిళా ఉద్యోగుల కమిటీ ఎన్నిక

**మంచిర్యాల, 24,సెప్టెంబరు (ప్రజా జ్యోతి):** సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-5 గనిలో గురువారం మహిళా ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కే. బాజీ సైదా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుర్తింపు కార్మిక సంఘంగా ఏఐటీయూసీ గెలిచిన అనంతరం మహిళా ఉద్యోగులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం అన్ని గనులు, వివిధ డిపార్ట్మెంట్లలో ప్రత్యేక వాష్‌రూమ్‌లు, రెస్ట్‌హాళ్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రత్యేకంగా శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలో మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం క్రెచ్ రూమ్‌ను ఏర్పాటు చేయించామని తెలిపారు. మహిళా ఉద్యోగులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు ఉద్యోగపరంగా వారి అభ్యున్నతికి భవిష్యత్తులో



కూడా ఏఐటీయూసీ తరపున నిరంతరం కృషి చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంఘం అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం ఆర్కే-5 గనిలో మహిళా ఉద్యోగుల కమిటీని ఎన్నుకున్నారు. పిట్ కార్యదర్శిగా దుర్గం రాజమణి, సహాయ కార్యదర్శిగా తిరుమలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగరావు, నాయకులు మాదగొని మల్లేష్, శేఖర్‌రావు, ప్రవీణ్, భోగ మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మంచిర్యాల క్రీడాకారిణుల ఎంపిక

**మంచిర్యాల,24, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**12వ తెలంగాణ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో మంచిర్యాల జిల్లాకు చెందిన ఇద్దరు బాలికలు ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించారు. సెప్టెంబర్ 19న మంచిర్యాల డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన 14, 16, 18, 20 సంవత్సరాల బాలబాలికల అథ్లెటిక్స్ పోటీల్లో కే. దీక్ష, కమ్మనవేణి సహస్రలు స్వర్ణ పతకాలు సాధించారు. కే. దీక్ష కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతోంది. 600 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించింది. ఆమె తండ్రి ఖండారి ప్రభాకర్ కాగా, తల్లి కవిత సింగరేణి ఉద్యోగిగా పనిచేస్తున్నారు. దీక్ష గతంలో నాలుగుసార్లు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంది. ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ఆమె పాల్గొననుంది. కమ్మనవేణి సహస్ర విద్యాభారతి పాఠశాల, తాండూర్‌లో 10వ తరగతి చదువుతోంది. 18 సంవత్సరాల బాలికల విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంతో పాటు లాంగ్‌జంప్‌లోనూ గోల్డ్ మెడల్స్ సాధించింది. గతంలో ఐదుసార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న సహస్ర, రాష్ట్రస్థాయి లాంగ్‌జంప్‌లో



గతంలో గోల్డ్ మెడల్ సాధించింది. ఆమె తండ్రి కమ్మనవేణి రమేశ్ రైల్వే ఉద్యోగి కాగా, తల్లి మల్లేశ్వరి. ఈమె కూడా సెప్టెంబర్ 26, 27 తేదీల్లో హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననుంది. సెప్టెంబర్ 19న జరిగిన కార్యక్రమంలో విజేతలైన క్రీడాకారిణులను బెల్లంపల్లి రూరల్ సీఐ సీహెచ్. హనోక్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోల్ ఇండియా క్రీడాకారుడు గోవర్ధన్, క్రీడాకారిణుల తల్లిదండ్రులు, కోచ్ సల్పల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించకుంటే చర్యలు

### అనుమతి లేకుండా గైర్హాజరైన సిబ్బందికి షోకాజ్ నోటీసులు

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ కార్యాలయాల్లో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె.హరిత హెచ్చరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సముదాయంలో పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా పౌరసరఫరాల శాఖ, జిల్లా మేనేజర్ కార్యాలయం, విద్య, ఆర్అండ్‌బీ, ఖజానా, గిరిజన సంక్షేమ, పరిశ్రమలు, పర్యాటక, ఆడిట్, వైద్యారోగ్య శాఖల కార్యాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కొన్ని కార్యాలయాల్లో సిబ్బంది అనుమతి లేకుండా గైర్హాజరైనట్లు, మరికొన్ని చోట్ల సమయపాలన పాటించకపోవడాన్ని గుర్తించారు. సంబంధిత



సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది విధులకు సకాలంలో హాజరై బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా పరిశీలన

**చోర్‌పెల్లిలో కొనసాగుతున్న పింఛన్ లబ్ధిదారుల వెరిఫికేషన్**



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలంలోని చోర్‌పెల్లి గ్రామపంచాయతీ పరిధిలో పింఛన్ లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ఉపసర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు, చోర్‌పెల్లి ఉపసర్పంచ్ ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. లబ్ధిదారుల నుంచి అవసరమైన వివరాలను సేకరించి, వారి అర్హతలను పరిశీలిస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పింఛన్ పొందుతున్న వారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామంలో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, అభివృద్ధి కార్యక్రమాల కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల 108 సర్వీస్ ప్రోగ్రాం మేనేజర్ లు సామ్రాట్,జనార్ధన్ చేతుల మీదుగా

**108 సర్వీస్ లైఫ్ సేవియర్ అవార్డులు అందుకున్న ఈఎంటి ఎర్ర అజయ్ కుమార్, పైలట్ బి శ్రవణ్**

**అభినందించిన అధికారులు, సిబ్బంది:**



**సెప్టెంబర్ శ్రీ,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రానికి చెందిన 108 అంబులెన్స్ టిఎంటి ఎర్ర.అజయ్ కుమార్ అదేవిధంగా పైలెట్ బి శ్రవణ్ కుమారులు గత కొన్ని సంవత్సరాల నుండి 108 అంబులెన్స్ సర్వీస్ లో పారదర్శకత తో జవాబుదారితనం తో నవ సమాజ నిర్మాణమే ధ్యేయంగా విధి నిర్వహణలో సేవలు అందిస్తూ ఎన్నో ప్రాణాలను రక్షిస్తున్న తరుణంలో వారి సేవలను గుర్తించిన 108 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికారులు వీరు చేస్తున్న 108 సర్వీస్ సేవలను గుర్తించి అత్యుత్తమ సేవ పురస్కార 108 సర్వీస్ లైఫ్ సేవియర్ అవార్డును ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మేనేజర్ సామ్రాట్, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మేనేజర్ జనార్ధన్ అందజేశారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మేనేజర్ జనార్ధన్ చేతిలో మీదుగా అత్యుత్తమసేవ పురస్కార 108 సర్వీస్ లైఫ్ సేవియర్ అవార్డు అందుకున్న ఈఎంటి ఎర్ర అజయ్ కుమార్, పైలట్ బి. శ్రావణ్, అవార్డు అందజేసిన అనంతరం వారిని అభినందించి ఇదే మాదిరిగా ప్రజలకు నిరంతరం సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం 108 సర్వీస్ టిఎంటి అజయ్ కుమార్, పైలట్ శ్రవణ్ మాట్లాడుతూ ఈ యొక్క అత్యుత్తమ సేవ పురస్కార 108 సర్వీస్ సేవియర్ అవార్డు తమ బాధ్యతలను మరింత కట్టుదిట్టం చేసే విధంగా పరిగణించిందని అన్నారు. జీవితాంతం నిరంతరం ప్రజలకు సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## పెన్షన్ లబ్దిదారుల వివరాల పరిశీలన

**పారదర్శకంగా పెన్షన్ వెరిఫికేషన్ చేపట్టాలి**



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో కొనసాగుతున్న పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ అంజయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్దిదారుల వివరాలను పరిశీలించి, అర్హత ప్రమాణాల మేరకు వెరిఫికేషన్ నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అర్హులైన ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ జాడి వినోద్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది, అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు పటిష్ట చర్యలు

**రూ.2.20 లక్షలతో పాఠశాల పునరుద్ధరణ.. కలెక్టర్ కె.హరిత**





**ఆసిఫాబాద్, సెప్టెంబరు 24 ప్రజా జ్యోతి** గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. గురువారం కాగజ్‌నగర్ మండలం లైంగుడ గ్రామపంచాయతీ పరిధిలోని మారేపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పునరుద్ధరించారు. సమారిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ సహకారంతో చేపట్టిన పనులను కలెక్టర్ కె.హరిత, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ హర్ష్ చౌదరి, ఎంపీడీవో ఉజ్వల్ కుమార్, సంస్థ వ్యవస్థాపకుడు పి.రామ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా, మండల పరిపాలనతో పాటు లైంగుడ గ్రామపంచాయతీ అభ్యర్థన మేరకు సంస్థ సుమారు రూ.2.20 లక్షల వ్యయంతో పాఠశాల పునరుద్ధరణకు సహకరించిందన్నారు. పాఠశాల పునరుద్ధరణతో విద్యార్థులకు మెరుగైన, సౌకర్యవంతమైన అభ్యసన వాతావరణం అందుబాటులోకి వచ్చిందన్నారు. మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఏపీవో, సంబంధిత అధికారులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 1 వరకు వయోవృద్ధుల సంక్షేమ వారోత్సవాలు

**వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి: కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 24 ప్రజా జ్యోతి** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం--2026 సందర్భంగా జిల్లాలో ఈ నెల 24 నుంచి అక్టోబర్ 1 వరకు వయోవృద్ధుల సంక్షేమం, సాధికారత వారోత్సవాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ కె.హరిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 'సుదీర్ఘ జీవితాల కోసం వ్యవస్థలను పునరాలోచించడం' అనే నినాదంతో వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 25న వయోవృద్ధుల ఆరోగ్యం, శ్రేయస్సు దినోత్సవం, 26న వృద్ధాశ్రమాల కోసం సామర్థ్య నిర్మాణ కార్యక్రమం, 28న సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత, వృద్ధులపై దుర్వినియోగం నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 29న తరాల మధ్య అనుబంధం, అభ్యాస దినోత్సవం, 30న చురుకైన వృద్ధాప్యం, ఆరోగ్యం, శ్రేయస్సు, తరాల మధ్య నడక కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని రాష్ట్ర, జిల్లా స్థాయిలో నిర్వహించి వృద్ధుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రత, సామాజిక గౌరవం, సాధికారతపై అవగాహన కల్పిస్తామన్నారు. అవసరమైన సహాయం, సమాచారం, సేవల కోసం ఎల్డర్ లైన్ 14567ను సంప్రదించాలని సూచించారు.

## మృతుల కుటుంబాలకు రామ్ కిషన్ రెడ్డి పరామర్శ



**సారంగాపూర్, సెప్టెంబర్ 24, ప్రజాజ్యోతి:** సారంగాపూర్ మండలంలోని చించోలి(బి) గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గన్ను నవీన్ రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి రామ్ కిషన్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా స్వర్ణ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అంజయ్య తల్లి గుమ్ముల భూమవ్వ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలో నర్సాగౌడ్ కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల కన్వీనర్ దేవి శంకర్, మహేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, జీవన్ రావు, దత్తురం, లక్ష్మణ్, రాజన్న, భాస్కర్, చించోలి సర్పంచ్ సాయన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తార్, భోజన్న, నరేష్, శ్రీధర్ రాజు, మల్లేష్, కొట్ల మాజీ సర్పంచ్ బెదద శంకర్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించకుంటే చర్యలు

**కార్యాలయాల్లో కలెక్టర్ కె.హరిత ఆకస్మిక తనిఖీలు**

**విధుల్లో నిర్లక్ష్యంపై కొరడా**

**గైర్హాజరు సిబ్బందికి షోకాజ్ నోటీసులు**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 24 ప్రజా జ్యోతి** ప్రభుత్వ కార్యాలయాల్లో విధులకు గైర్హాజరు కావడం, సకాలంలో విధులకు హాజరుకాకపోవడం వంటి నిర్లక్ష్యానికి ఇకపై తావులేదని జిల్లా కలెక్టర్ కె.హరిత స్పష్టం చేశారు. సమయపాలన ఉల్లంఘించే అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో పలు శాఖల కార్యాలయాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా పౌరసరఫరాలు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్, విద్య, రహదారులు భవనాలు, ఖజానా, గిరిజన సంక్షేమ, పరిశ్రమలు, పర్యాటక, ఆడిట్, వైద్య ఆరోగ్య శాఖల కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించారు. హాజరు రిజిస్టర్లు, సిబ్బంది హాజరు తీరును పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. కొన్ని కార్యాలయాల్లో అనుమతి లేకుండా సిబ్బంది విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. మరికొన్ని చోట్ల సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకాలేదని గుర్తించిన కలెక్టర్.. సంబంధిత సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సేవలు అందించడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రజలకు సకాలంలో అందేలా పనిచేయాలని స్పష్టం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం, సమయపాలన ఉల్లంఘన పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మండల కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా కుర్మే పెద్దోళ్ల మల్లేష్**



**సారంగాపూర్, సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి:** సారంగాపూర్ మండల కాంగ్రెస్ కమిటీలో నూతన నియామకాలు ఏకగ్రీవంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా యువ నాయకుడు కుర్మే పెద్దోళ్ల మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరిరావుతో పాటు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మల్లేష్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# జోరందుకున్న రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల నామినేషన్ల పర్వం

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24, (ప్రజాజ్యోతి)** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల కోసం నామినేషన్ల పర్వం జోరందుకుంది. ము నుపెన్నడు లేని విధంగా ఈ సారి రెడ్ క్రాస్ సొసైటీ ఎన్ని కలు రసవత్తరంగా జరుగ నున్నాయి. ఈసారి పోటీ తీ వ్రమైంది. కేవలం 15 మంది మాత్రమే ఒక ప్యానెల్‌గా ఏర్పడి ఎన్నికలు ఏకగ్రీవంగా జరుపుకునే వారు. అయితే ఈ సారి ఎన్నికలకు పోటీ ఏర్పడింది. ఈసారి సభ్యత్వం విపరీతంగా పెరిగింది. వ్యా పారులు కూడా రంగ ప్రవేశం చేశారు. పలువురు ప్రభు త్వ ఉద్యోగులతో పాటు వ్యాపారు లు కూడా సభ్యత్వం తీసుకున్నారు. మొ త్తం 46 మంది సభ్యత్వం పొందారు. ఈ 46 మంది కూడా ఎన్నికల్లో పాల్గొనేందుకు నామి నేషన్లు దాఖలు చేశారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్యానల్‌గా ఏర్పడి ఏకతాటి పై అందరూ కలిసి నామినేషన్లు వేశారు. ఈ సారి రెడ్ క్రాస్ సొసైటీలో యువకుల భాగస్వామ్యంతో చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని యువజన సంఘాల సమితికి నేతృ త్వం వ హిస్తున్న జిల్లా అధ్య క్షుడు బాలశంకర్ కృష్ణ, గౌర వాధ్యక్షులు గంగ్ర సంతోష్, పట్టణ అధ్యక్షులు ఊరే గణే ష్ ధీమా వ్యక్తం చేశారు. వీ రికి వాణిజ్య వర్తక వ్యాపార సంఘాలతో పాటు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాలు కూడా, ఈ సంవత్సరం కొత్తగా సభ్యత్వం తీసుకు న్న ప్రతి ఒక్కరు కూడా యువజన సంఘాల వైపు మొగ్గు చూపుతు



న్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఎన్నికలు ఏకగ్రీవంగానే జరు గుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి ఎన్నికలు ప్రతిష్టాత్మ కంగా నెలకొన్నాయి. ఈ ఎన్నికలకు అధికా రులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. అక్టోబర్ 4న నిర్వ హించే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వి నియోగించుకోవాలని యు వజన సంఘాల కార్యనిర్వాహక అధ్యక్షులు పడకండి సూర్యకాంత్ యువకులకు పిలుపు నిచ్చారు. వాణిజ్య వర్తక వ్యాపార సంఘ నాయకులందరూ యువజన సంఘాలకు మద్దతు ఇవ్వాలని తెలంగాణ స్టేట్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు జగదీష్ అగర్వాల్ సభ్యులకు సూచించారు.

# ప్రథమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

**బోథ్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** ప్రథమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత శిక్షణను యువకులు సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల చంటి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత సొంత కాళ్లపై నిలబడేలా ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్, వర్టిస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ట్రస్టులు కలిసి ఉచిత శిక్షణ అందించడం చాలా అభినందనీయమని కొనియాడా రు. 45 రోజుల పాటు ఇచ్చే ఈ శిక్షణ కాలంలో అభ్యర్థులకు ప్రాక్టికల్ విద్య కోసం ల్యాప్‌టాప్‌లు, ఉచితంగా యూనిఫామ్ (బట్టలు), షూలు స్టడీ మెటీరియల్‌ను కూడా ఉచితంగా అందజేస్తున్నారని తెలిపారు. కోర్సు విజయవంతంగా పూర్తి చేసిన వారికి కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 'నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' ద్వారా గుర్తింపు పొందిన విలువైన సర్టిఫికేట్‌ను అందజేస్తారని పేర్కొన్నారు. ఈ సర్టిఫికేట్ యువతకు భవిష్యత్తులో మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించడానికి ఎంతగానో దోహదపడుతుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత యువతీ యువకులు ఈ ఉచిత అవకాశాన్ని సద్విని



యోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని వారు పిలుపునిచ్చారు. ఈ శిక్షణకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు ప్రవేశాల కోసం ఆదిలాబాద్ జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ పసుల రమేష్ (6303603145), సెంటర్ హెడ్ తారక్ (9959865645) ఫోన్ నంబర్లలో సంప్ర దించాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ప్రతినిధులు, వర్టిస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ట్రస్ట్ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కేఆర్కే కాలనీలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**పెండింగ్ పనులు, మౌలిక వసతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)** కేఆర్కే కాలనీలోని రెం డు పడక గదుల ఇళ్లలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరి తగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. గురు వారం కేఆర్కే కాలనీలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లను కలెక్టర్ పరిశీ లించారు. ఈ సందర్భంగా ఇళ్లలో శానిటే షన్, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న పనులను గుర్తించి, వాటిని వే గవంతంగా పూర్తి చేసిలబ్ధి దారులకు ఇబ్బం దులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అవసరమైన చోట్ల తక్షణ చర్యలు చేపట్టి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించా రు. ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారు లు, సిబ్బంది, లబ్ధిదారులు తదిత రులు పాల్గొన్నారు.

## జెండాగల్లిలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**సారంగాపూర్, సెప్టెంబర్ 24, (ప్రజాజ్యోతి):** సారంగాపూర్ మండల కేంద్రంలోని జెండాగల్లి కాలనీలో శ్రీ చైతన్య యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు ప్రజలకు అన్నదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. కార్య క్రమంలో శ్రీ చైతన్య యూత్ సభ్యులతో పాటు గ్రామ సర్పంచ్ కూనేరు భూమన్న పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని అభినందిం చారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం అంచున ప్రజాస్వామ్యం

-షేక్ షాకీర్



**బోథ్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** సర్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కీలక అంశాలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు గత 10 నెలల్లో 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసిన పట్టించుకోకుండా ప్రజాస్వామ్యంను కాలరాస్తున్న ప్రధాన ఎన్నికల సంఘం పారదర్శకత లేని సర్ నిర్వహణ ఆందోళన కలిగిస్తున్నాయి అని షేక్ షాకీర్ పేర్కొన్నారు. సందర్భంగా ఆయన తెలుపుతూ ఫారం-6 మార్పులు, ఓటర్ల పేర్ల చేర్పులు--తొలగింపులు, ఓటర్ల డేటాబేస్ నిర్వహణ వంటి అంశాలపై అభ్యంతరాలు నమోదైనట్లు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురించింది అని తెలిపారు. ఆ అభ్యం తరాలను పరిగణలోకి తీసుకోకుండా పెద్ద సంఖ్యలో ఓటర్లను తొలగించడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజుప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ప్రధాన ఎన్నికల కమిషన్ పై పలు అనుమా నాలు లేవనెత్తిన విషయం నేడు కుండ బద్దలయింది. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగిపోకుండా, ప్రతి ఓటరుకు తన ఓటు హక్కుపై పూర్తి భరోసా కల్పించేలా సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి. అదే సమయంలో, సర్ తో సహా అన్ని నిర్ణయాలు ముగ్గురు కమిషనర్ల ఏకాభిప్రాయంతోనే తీసుకు న్నామని ఎన్నికల సంఘం స్పష్టం చేసిన విషయాన్ని కూడా ప్రజల కు తెలియజేస్తూ, మొత్తం వ్యవహారంపై పారదర్శకతనివ్వాలి.

# నేడే ఆదిలాబాద్ లో గణేష్ నిమజ్జనం

**గణపతి నిమర్జనోత్సవానికి పటిష్ట పోలీస్ బందోబస్తు**

**బందోబస్తులో పాల్గొననున్న 600 మంది పోలీసు సిబ్బంది**

**600 సీసీటీవీ కెమెరాలతో, డ్రోన్ కెమెరాతో నిఘా**

**13 సెక్టర్లు,13 క్లస్టర్లు, 23 – పికెట్స్, రూఫ్ టాప్ బందోబస్తు, హైవే పెట్రోలింగ్ ప్రత్యే కం**

**ఇద్దరు సీఐలు 15 మంది బృందంతో 2 స్ట్రైకింగ్ ఫోర్సులు**

**రెండు బృందాలుగా సివిల్ డ్రెస్ నందు పోలీసు సిబ్బంది**

**ప్రజలకు అందుబాటులో ప ట్టణంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**రెండు నిమజ్జన ప్రదేశాలలో బందోబస్తు ఏర్పాటు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్ట ణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుని నిమర్జన కార్యక్రమానికి సిద్ధమవుతుంది. ఈ సందర్భంగా ఆదిలా బాద్ జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి అప్ర మత్తతో ఉంటూ పటిష్ట బందోబస్తు చర్యలను చేపట్టిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. ముఖ్యంగా పట్టణంలో 600 మంది పోలీసు సిబ్బందితో నిమర్జనోత్స వానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తె లిపారు. ప్రత్యేకంగా 600 సీసీ కెమెరాలు ఏర్పాటు చే సి 24 గంటలు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవే క్షించడం జరుగుతుందన్నారు. పట్టణంలో 13 క్లస్టర్లు సి ఐ స్థాయి అధికారిచే, 13 సె క్టార్లు ఎస్సై స్థాయి అధికారి చేగా విభజించిన సిబ్బందిని అడుగడుగునా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతా వరణంలో గణపతి ఉత్సవాలను పూర్తి చేసుకొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. పట్టణంలో ముఖ్యమైన ప్రదేశాల నందు సమస్యాత్మక ప్రాంతాల నందు 23 పికెట్స్‌ను ఏర్పాటు చేసి శాశ్వ తంగా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా సిఐ స్థాయి అధికారిని ఏర్పాటు చేసి రెండు స్ట్రైకింగ్ ఫోర్సులను ఏర్పాటు చేసి 15 మంది పోలీసు సిబ్బందిని అందుబాటులోఉంచారు. పట్టణంలో ఉన్న ప్రతి ఒక్క దారిలో సెక్టర్ సిబ్బంది పెట్రో లింగ్ నిర్వహిస్తూ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షిస్తార న్నారు. ప్రధానమైన రోడ్ల నందు రూఫ్ టాప్ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షి స్తున్నారు. పట్టణంలో 15 మంది కెమెరా సిబ్బంది ని ఏర్పాటు చేసి సమస్యల సృష్టించే వారిని వీడియో గ్రఫీ ద్వారా గుర్తించడం జరు గుతుందన్నారు, డ్రోన్ కెమె రాతో పట్టణంలోని పరిస్థితి ని పర్యవేక్షించడం జరుగు తుందన్నారు. ప్రత్యేకంగా రెండు బృందాల సిబ్బందిని మఫ్టీలో ఉంచి ఆకతాయిల మరియు ప్రజలను రెచ్చగొట్టే వారి పై, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై చర్యలు తీసుకోవ డానికి నిఘా ఏర్పాటు చే యడం జరిగిందన్నారు. ము ఖ్యంగా 20 మంది స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పట్టణంలో విధులను నిర్వర్తిస్తుండన్నారు. ప్రజలు తెలియజేసిన టువంటి సూచనలు పాటిం చాలని తెలిపారు. నిమర్జ నం ఉత్సవాలలో డీజే లకు అనుమతి లేదని, కనులకు హాని చేసే లేజర్ లైట్లకు, పే పర్ సెల్ లో యంత్రాలకు అనుమతులు లేవని తెలి పారు. ఓపిక తో ఉంటూ ప్రజలతో ప్రశాంతంగా వ్యవ హరిస్తూ ముందుకు సాగిం చాలని సూచించారు. పట్ట ణంలో 15 మంది సీఐలు, ఇద్దరు డిఎస్పీలు, ఒక ఏ ఎ స్పి, ఇద్దరు అడిషనల్ ఎస్పీ లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పర్యవేక్షి స్తూ బందోబస్తు కొనసాగించడం జరుగుతుందన్నారు. చివరి గణపతి నిమర్జనం పూర్తి అయ్యేంత వరకు జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమ త్తతోనే వ్యవహరిస్తుంద ని శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా సి బ్బందికి సూచనలు చేయ డం జరిగిందని తెలిపారు. పట్టణంలో ప్రజలకు సమాచారం తెలిపేందుకు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి సమాచారం అందించబడు తుందన్నారు. అదేవిధంగా రెండు నిమర్జనం ప్రదేశాలు పెన్ గంగా, చాంద టిలలో మహిళా సిబ్బంది తో కలిపి బందోబస్తు ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటనలు



చోటు చేసుకోకుండా పర్యవే క్షించమని సూచించారు. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా దాదాపు రెండు వేల గణపతి విగ్రహాలను ప్రదర్శించిన ట్లు,ఇప్పటివరకు దాదాపు జిల్లా వ్యాప్తంగా పదిహేను వందల గణపతుల నిమర్జ నాలు విజయవంతంగా పూర్తి చేసుకుని, రేపటి కి 250 గణపతి విగ్రహాల నిమర్జనం ఉందన్నారు. నిమ ర్జనం ఉత్సవాలలో పాల్గొనే ప్రజలు వారి పిల్లలను తమ వద్దని జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. నిమర్జ నానికి చిన్న పిల్లలను మాత్రమే పంపవద్దని వారి తో పాటు పెద్దవారిని సైతం పంపాలని సూచించారు. చెరువులు వాగులు వద్ద జాగ్ర త్తలు పాటించాలని ప్రాణ నష్టం సంభవించే ఆస్కారం ఉందని తెలిపారు. నిమర్జనం ఉత్సవాలలో కరెంటు వైర్ల పట్ల జాగ్రత్తలు పాటిస్తూ వ్యవహరించాలని సూ చించారు.

# అట్టహాసంగా భజరంగ్ దళ్ గణేష్ శోభాయాత్ర

**పట్టణమంతా కాషాయమయం ఆకట్టుకున్న మహారాష్ట్ర**

**డోల్ తాశాతో సాంప్రదాయ నృత్యాలు**

**ఖానాపూర్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖానాపూర్ పట్టణంలో నెలకొల్పిన బజరంగ్ దళ్ గణేశ్ నిమజ్జనం గురువారం అట్టహాసంగా సాగింది ఈ మేరకు మధ్యా హ్నం మూడు గంటలకు విగ్రహం మండపం నుండి విద్యానగర్ లోని ఎన్టీఆర్ చౌక్ లో విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ధ్వజ హారోహణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు మహారాష్ట్ర



సాంప్రదాయ ముత్యాలను డోల్ తాషా భాష భజంత్రీలతో కాషాయ వర్ణ డ్రెస్ కోడ్ తో యువతి యువకుల డోల్ విన్యాసాలు ఖానాపూర్ పట్టణ ప్రజల్ని ఆకట్టుకున్నాయి దీంతో పట్టణమంతా కాషాయ వర్ణంగా మారింది గణేష్ నినాదాలతో పాటు హిందువులంతా ఐక్యతగా ఉండాలంటూ సాంప్రదాయాన్ని కాపాడుకొని భారతదేశాన్ని హిందుస్థాన్ గా మార్చేందుకు ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలని లవ్ జిహాదీయులకు యువతులు బలి కావద్దని బజరంగ్దళ్ కు చెందిన పలువురు ప్రసంగాల్లో పిలుపునిచ్చారు బజరంగ్ దళ్ వినాయక నిమజ్జనం సందర్భంగా భారీ బందోబస్తును స్థానిక సర్కిల్



ఇన్స్పెక్టర్ కటకం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఖానాపూర్ ఎస్సై లు రాహుల్, వెంకటేశ్వర్ రావులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అధిక సంఖ్యలో పోలీసులు, మహిళపోలీస్లు సైతం పాల్గొని విధులు నిర్వహించడం గమనార్హం గణేష్ విగ్రహం తరలించే సందర్భంలో నాలుగు దిక్కుల రోడ్లను దిబ్బందనం చేసి వినాయకునికి ఎలాంటి విఘ్నాలు కలగకుండా పోలీసులు ప్రారంభించే వరకు జాగ్రత్త వహించారు అనంతరం రహదారులను యధావిధిగా కొనసాగింప చేయడంతో ట్రాఫిక్ సమస్య తీరిపోయింది విద్యానగర్ నుండి నేరుగా జగన్నాథ్ చౌక్ పోలీస్ స్టేషన్ మీదుగా బర్కత్ పుర శ్రీరామ్ నగర్ తో పాటు



గోదావరి తీరం చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా నిమజ్జనం జరగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ బాధ్యులు కాశి వేణి ప్రణయ్ కుమార్ ఉదయ్ లతోపాటు విశ్వహిందూ పరిషత్ కు చెందిన పడాల ప్రభాకర్ హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వర్లు అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ కుమార్ పడాల రాజశేఖర్ తుమ్మనపల్లి లక్ష్మణ్ జోగు రాజేశ్వర్ బిజెపి ఓబీసీ జిల్లా కార్యదర్శి ఎనుగందుల నారాయణ తోపాటు హిందూ బంధువులు శ్రేయోభిలాషులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## నాణ్యతతో నిర్మాణ పనులు చేపట్టాలి

ఎంపీడీవో రాథోడ్ రాధా



**ఖానాపూర్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ మండలం లోని పాత ఎల్లాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో చేపడుతున్న అదనపు తర గతి గదుల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఎంపీడీవో రాధా రాథోడ్ అన్నారు గురువారం ఆమె పాఠశాలను సందర్శించి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించా రు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించడంతో పాటు వంటశాల, పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆ సూరి రమాదేవి, నెహ్రూ, కార్యదర్శి భోజన్న, ఉపాధ్యాయులు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## గణపతి సేవలో బాసర భక్తులు



**బాసర సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)** లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలో నవరాత్రుల పాటు పూజలందుకున్న మోక్ష గణపతి నిమజ్జనోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రారంభమైంది.తొమ్మిది రోజుల పాటు విశేష అలంకారాలు,ధూపదీప నైవేద్యాలతో భక్తుల పూజలందుకున్న గణనాథుడుని బాసర మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పిఎసిసి మాజీ చైర్మన్ సుకం రామారావు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. వీరికి ఉత్సవ కమిటీ నిర్వాహకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు గణపతి చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు.

## కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా మల్లేష్‌కు ఘన సన్మానం



**సారంగాపూర్, సెప్టెంబర్ 24, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల ఉపాధ్యక్షుడిగా కుర్మే పెద్దోళ్ల మల్లేష్ ఏకగ్రీవం గా ఎన్నికైన సందర్భంగా ఆయనకు గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కూనేరు భూమన్నతో పాటు వార్డు సభ్యులు గంగాధర్, దొడ నర్సయ్య, గుంటుకు నవీన్, దేవి సుధాకర్, పిల్లి సంతోష్, సందీప్ రెడ్డి తదితరులు మల్లేష్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ నాయకుడిగా మల్లేష్ పార్టీకి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులకు మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## గోదావరిలో స్నానానికి వెళ్లి యువకుడి మృతి



**బాసర, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)**బాసర గణేష్ నిమజ్జనం అనంతరం గోదావరి నదిలో స్నానానికి వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. బాసర ఎస్‌హెచ్‌వో దీపక్ తెలిపిన వివరాల ప్రకారం.. తానూరు మండలం ఎల్వి గ్రామానికి చెందిన లోకండే విశాల్ గ్రామస్థుల తో కలిసి గణేష్ నిమజ్జనం కోసం బాసర గోదావరికి వచ్చాడు. నిమజ్జనం అనంతరం అందరూ కలిసి భోజనం చేసేందుకు సత్రానికి వెళ్లారు.ఈ క్రమంలో విశాల్ ఒక్కడే తిరిగి గోదావరి నదిలో స్నానం చేసేందుకు వెళ్లాడు. స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. స్థానిక గజ ఈతగాళ్లు గాలింపు చేపట్టి మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడి తల్లి లోకండే కమలబాయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో దీపక్ తెలిపారు.

## హిందూ టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదానం



**మామడ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో హిందూ టైగర్స్ యూత్ జెండా కాలనీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హిందూ టైగర్స్ యూత్ జెండా కాలనీ సభ్యులు మాట్లాడుతూ.. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నప్రసాదం అందించాలనే ఉద్దేశంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా యువత ఐక్యంగా ముందుకు వచ్చి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.మహా అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు, యువతకు, గ్రామ పెద్దలకు మరియు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు హిందూ టైగర్స్ యూత్ జెండా కాలనీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం భక్తి వాతావరణంలో ఉత్సాహంగా కొనసాగింది.

## పట్టణ స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం... బ్యాంకింగ్ సంబంధిత పథకాలపై సమీక్ష



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 24 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ మున్సిపల్ కమిషనర్ రవి బాబు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ల అధ్యక్షతన గురువారం పట్టణ స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మున్సిపల్ పరిధి లోని స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజ్, బ్యాంకింగ్ సంబంధిత పతకాలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పట్టణ ప్రాంతాల్లోని వీధి వ్యాపారుల కొరకు అమలు చేస్తున్న పిఎం స్వనిధి పథకం అమలు తీరు, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పురోగతి, ఇతర స్వయం ఉపాధి పథకాల అమలు పై ప్రత్యేక సమీక్ష జరిపారు. లబ్ధిదారులకు పథకాల ఫలాలు త్వరితగతిన అందేలా బ్యాంకర్లు సహకరించాలని కమిషనర్ కోరారు.ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్ పట్టణ స్థాయి కోఆర్డినేటర్ సావిత్రి, బ్యాంకర్లు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన డిగ్రీ కాలేజీలో ఎన్. ఎస్.ఎస్ దినోత్సవ వేడుకలు



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ గిరిజన డిగ్రీ కాలేజీలో ఎన్.ఎస్ .ఎస్ దినోత్సవ వేడుకలు ఘనం గా జరిగాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్ట ర్. ముంతాజ్ బేగం, ఎన్ ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆపదమిత్ర శిక్షణ పొందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విపత్తు నిర్వహణ పైన అవగాహన కల్పించారు.

## వయోవృద్ధుల వారోత్సవాల గోడపత్రులు ఆవిష్కరణ

పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24,(ప్రజా జ్యోతి)** ఈ నెల 24 నుండి అక్టోబర్ 1 వరకు నిర్వహించ నున్న వయోవృద్ధుల వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ల ను, వయోవృద్ధుల చట్టం -2007కు సంబంధించిన పుస్తకాలను గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, వయోవృద్ధుల సమైక్య ప్రతినిధులు దేవిదాస్ దేశ్పాం డే, రామ్ కులకర్ణి, నర్సిం లు, సత్యనారాయణ, జగదీ ష్, సత్యనారాయణ, తది తరులు.

## సంఘటన్ సృజన్ అభియాన్ డీసీసీ ఆర్గనైజేషన్ ఇన్‌చార్జ్‌గా బెజ్జంకి అనిల్ కుమార్



**ఆదిలాబాద్, బ్యూరో, సెప్టెంబర్ 24,(ప్రజా జ్యోతి)** ఏఐసీసీ అధ్యక్షులు, టీపీసీ సీ అధ్యక్షుల సూచనలు, మార్గదర్శకాల మేరకు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం కోసం చేపట్టిన "సంఘ టన్ సృజన్ అభి యాన్" కార్యక్రమంలో భాగంగా బెజ్జం కి అనిల్ కుమార్ నిఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) ఆర్గనైజేషన్ ఇన్ చార్జ్ గా నియమిస్తూ డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాద వ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఉత్తర్వు ల్లో పేర్కొన్నారు. బెజ్జంకి అనిల్ కుమార్ సీనియర్, అనుభవజ్ఞుడైన నాయకుడిగా పార్టీ సంస్థాగత కార్యక్రమాల్లో బాధ్యతలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. పార్టీ కార్యక్రమాలను సమన్వ యంతో ముందుకు తీసుకె ళ్లడం కోసం డీసీసీ ఆర్గనైజే షన్ ఇన్‌చార్జ్‌గా అనిల్ కుమార్ తన బాధ్యతలను నిర్వర్తించనున్నారు.

## గిరిజన గురుకుల డిగ్రీ కళా శాలలో దోస్త్ ప్రత్యేక అడ్మిషన్స్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)** జిల్లా కేంద్రంలోని గిరిజన డి గ్రీ కళాశాలలో మిగిలి ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి ఈనెల 26 వ తేదీ వరకు ప్రత్యేక విడత స్పెషల్ ఫేస్ అడ్మిషన్స్ నిర్వ హించనున్నట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ముం తాజ్ బేగం తెలిపారు. ఈ కళాశాల నుండి ఐఐటి, సెం ట్రల్ యూనివర్సిటీలకి సెలెక్ట్ అయ్యారని, కళాశాలలో ఎన్ఎస్ ఎస్ ఎన్సిసితో పాటు కార్పొరేట్ స్థాయి ఉచిత విద్య వసతి రుచి కర మైన భోజనం అనుభవజ్ఞు లైన అధ్యాపకులచే విద్యా బోధన కలదని తెలియజేశారు. ఇతర వివరాలకై 9849 390495 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు పోస్టింగులు



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)** చామనపెల్లి గ్రామంలో గురువారం రోజున ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు స్థానిక సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్ ప్రొసీడింగ్స్ ఫారాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శిగంగా సాగర్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులు పాల్గొన్నారు.

## గుర్జర్ మజీద్ వద్ద గణేష్ నిమజ్జన రూట్ పరిశీలన

**మున్సిపల్ కమిషనర్ రవి బాబుతో కలిసి రూట్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 24 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ పట్టణంలో జరగనున్న గణేష్ నిమజ్జనాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, గుర్జర్ మజీద్ ప్రాంతం వద్ద నిమజ్జన శోభాయాత్ర వెళ్లే రూట్‌ను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ రవి బాబుతో కలిసి నిమజ్జన రూట్‌లోని పరిస్థితులను పరిశీలించిన ఎస్పీ, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, టౌన్ సీఐ సమ్మయ్య తో భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. శోభాయాత్ర సజావుగా, ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, రూట్‌లో ఎ లాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు. అలాగే ట్రాఫిక్ నియం త్రణ, బందోబస్తు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన జి ల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24,(ప్రజా జ్యోతి)** వినాయక నవరాత్రి ఉత్స వాలను పురస్కరించుకొని గురువారం మావల మండల కేంద్రంలో ప్రతిష్ఠించిన శ్రీ వినాయకుడిని జిల్లా కలెక్టర్ రాజర్షి షా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో పూ జా కార్యక్రమాల్లో పాల్గొన్నా రు. వినాయక నవరాత్రి ఉ త్సవాలను పురస్కరించుకొని మావల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయక మండపానికి జిల్లా కలెక్టర్ చేరుకోగా నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంత రం కలెక్టర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వినాయకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొం దించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని చాటేలా జ రుపుకోవడం అభినందనీ యమన్నారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. పర్యావర ణ పరిరక్షణకు అనుగుణంగా మట్టి వినాయక విగ్రహాల ను వినియోగించడం, నిమజ్జన కార్యక్రమాలను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించడం ద్వారా పర్యావర ణాన్ని కా పాడాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వినాయక ఉత్సవాల నిర్వా హకులు, స్థానిక సర్పంచ్, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ముఖ్య గణనాధుల నిమజ్యోత్సవం గోదావరి పరిసరాలను పరిశీలించిన మున్సిపల్ శాఖ

**చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్**



**ఖానాపూర్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి )** గణపతి నవరాత్రుల్లో భాగంగా నేడు చివరి రోజైన పట్టణంలోని ముఖ్య గణేష్‌ల నిమజ్జన కార్యక్రమాలను ఖానాపూర్ మున్సిపల్ పరిధిలోని గోదావరి నది తీరాన జరిగే నిమజ్జనం పనులు అధికారులతో కలిసి ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి అంకం మౌనిక మహేందర్ ఏర్పాట్లు పనులను పర్యవేక్షించి నిమజ్జనానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని సందర్శలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చూడాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుమ్మల అశోక్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ పోశెట్టి జవాన్ శంకర్ మున్సిపల్ సిబ్బంది తదితరు పాల్గొని నిశితంగా పరిశీలిం చారు నేడు జరిగే కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చర్యలను తీసుకున్నారు

## భైంసాలో శాంతియుతంగా, శోభాయమానంగా ముగిసిన గణేష్ నిమజ్జనోత్సవం

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, కు మున్సిపల్ కౌన్సిలర్ల కృతజ్ఞతలు**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 24 ,( ప్రజాజ్యోతి ).** భైంసా పట్టణంలో గణేష్ నిమజ్జనోత్సవం ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతియుతంగా, శోభాయమానంగా విజయవంతంగా ముగిసిన సందర్భంగా భైంసా మున్సిపల్ కౌన్సిలర్లు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ చేపట్టిన పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, నిరంతర పర్యవేక్షణతో పాటు ముందస్తు చర్యలపై కౌన్సిలర్లు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల నేతృత్వంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన నిర్మల్ జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి కూడా మున్సిపల్ కౌన్సిలర్లు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ సిబ్బంది సమన్వయంతో, అంకితభావంతో విధులు నిర్వహించడం వల్లే గణేష్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసిందని వారు పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, తెలిపారు. నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు మరియు అన్ని వర్గాల వారికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

# మోదుగ ఆకుల విస్తర తయారీ కేంద్రం ప్రారంభం





**మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24,(ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంతాల్లో అందు బాటులో ఉన్న సహజ వన రులను సద్వినియోగంచేసుకుని మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. గురువారం గుడిహత్నూర్ మండలం ధారమడుగు గ్రామంలో ఓ ఎస్ ఎఫ్ ఆర్థిక సహ కారంతో ఏర్పాటు చేసిన మోదుగ ఆకుల విస్తర తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన యంత్రాలు, తయారీ ప్రక్రియ, మహిళా సంఘాల సభ్యులకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను ఆయన పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తారంగా లభించే మోదుగ ఆకులను సేకరించి వాటితో విస్తరాలు తయారు చేయడం ద్వారా మహిళలకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు ఇలాంటి ఉపాధి కార్య క్రమాలను సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు ఆర్థికంగా స్వావలం బన సాధించాలని సూచించారు. మోదుగ ఆకు లతో తయారు చేసే విస్తరాలు పర్యావరణ హితమై నవని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రకృతి వనరులను పరిరక్షిస్తూ వాటిని జీవనోపాధికి అనుసంధానం చేయడం అభినందనీ యమన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ధారమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన నీటి కుంటను సందర్శించి పరిశీలిం చారు. నీటి కుంట ద్వారా నీటి సంరక్షణ, భూగర్భ జ లాల పెంపు, వ్యవసాయా నికి నీటి లభ్యత వంటి అంశాలపై సంబంధిత అధికా రులు, గ్రామస్థులను వివరా లు అడిగి తెలుసుకున్నారు. వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టేలా నీటి వన రులను వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరుల సంరక్షణ తో పాటు వాటి నిర్వహణకు అవసరమైన చర్యలు చే పట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని, అందుబాటులో ఉన్న నీటి వన రులను వ్యవసాయ అవస రాలకు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ రవీందర్ రాథోడ్, ఈపీఆర్ శివరామ్, తహశీల్దార్ కవితా రెడ్డి, స్థానిక సర్పంచ్ సీతాబాయి, సంబంధిత అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ స్థులు తదితరులు పాల్గొ న్నారు.

# శ్రీ దత్త గణేష్ మండలిలో ఘనంగా ముగ్గుల పోటీలు



**రంగురంగుల ముగ్గులతో ఆకట్టుకున్న మహిళలు, బాలికలు..**

**ముగ్గుల్లో కొలువుదీరిన గణనాథుని చిత్రాలు**




**మంచిర్యాల, 24,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని 43వ డివిజన్ శ్రీ భగవద్గీత అధ్యయనమండలి రోడ్డులోని శ్రీ దత్త గణేష్ మండలి మండపంలో గత పది రోజులుగా వినాయకునికి ధూప, దీప, నైవేద్యాలు సమర్పిస్తూ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం ఈ మండలి ఆధ్వర్యంలో మహిళలు, బాలికలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా మహిళలు, బాలికలు ఉత్సాహంగా పాల్గొని పోటాపోటీగా ముగ్గులు వేశారు. వివిధ రకాల రంగులతో అందంగా, ఆకర్షణీయంగా వేసిన ముగ్గులు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలతో పాటు ఆహ్వానితులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా గణనాథుని చిత్రాలను విభిన్న రీతుల్లో ముగ్గుల రూపంలో ఆవిష్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా పిల్లలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. దీంతో చిన్నారుల్లో ఉత్సాహం నెలకొంది. భక్తి, సంప్రదాయంతో పాటు పిల్లలు, మహిళల్లోని సృజనాత్మకతను వెలికితీసేలా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 43 వ డివిజన్ కార్పొరేటర్ చిలువేరు స్వాతి-శ్రీనివాస్, తెలంగాణ పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చట్టు నర్సింగరావు, మండలి కమిటీ సభ్యులు, 42 వ డివిజన్ కార్యదర్శి చింతా లక్ష్మీపతి, 44 వ డివిజన్ కార్యదర్శి తిరుపతి, కిషన్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అతిథులు ముగ్గుల పోటీలను తిలకించి మహిళలు, బాలికలను అభినందించారు. పిల్లల ఆటలు, పాటల పోటీల్లో పాల్గొన్న వారిని ప్రోత్సహిస్తూ విజేతలకు బహుమతులు అందజేశారు. దత్త గణేష్ మండలి కమిటీ సభ్యులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండపం పరిసరాలు భక్తులు, మహిళలు, బాలికలు, చిన్నారులతో సందడిగా మారాయి.

## రిమ్స్ ఘటన- చిన్నారులఆ రోగ్య పరిస్థితిపై ఎమ్మెల్యే ఆరా



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రిమ్స్ లో చో టుచేసుకున్న దురదృష్టకర ఘటనలో ప్రభావితమైన నవజాత శిశువుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గురువారం భు క్తాపూర్‌లోని సురక్ష ఆసుపత్రిని సందర్శించారు. ఆసు పత్రిలో చికిత్స పొందుతు న్న నవజాత శిశువుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, పిల్లలకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసు కున్నారు. బాధిత చిన్నారుల కుటుంబాలకు అన్ని విధాలా సహకారం అందిస్తూ, మెరుగైన వైద్యం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులను కోరారు. అత్యవసర పరిస్థితుల్లో చిన్నారులకు మరింత మెరుగైన వైద్యసేవలు అవసరమైతే, ఆలస్యం చేయకుండా హైదరాబాద్ లేదా అవసరమైన ఇతర ఉన్నత వైద్య సదుపాయాలు ఉన్న ఆసుపత్రులకు తరలించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఎమ్మెల్యే కోరారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవే క్షిస్తూ, అవసరమైన వైద్య సహాయం, మందులు, ఇతర సదుపాయాలు అందేలా చూడాలని ఆయన అధికా రులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు బాధిత కుటుం బాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అండగా నిలిచి, ఈ క్లిష్ట సమయంలో వా రికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కోరారు.

## అంకుషాపూర్‌లో చేయూత పింఛన్ వెరిఫికేషన్

**లబ్ధిదారుల వివరాలను పరిశీలించిన ఎంపీడీవో**



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలం లోని అంకుషాపూర్ గ్రామం లో చేయూత పింఛన్ లబ్ధిదారుల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. పింఛన్ పొందుతున్న లబ్ధిదారుల అర్హత, వ్యక్తిగత వివరాలు, ఇతర సంబంధిత సమాచారాన్ని సిబ్బంది పరిశీలించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టారు. అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిరంతరంగా అందేలా వివరాలను పారదర్శకంగా పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టేకం గంగారాం, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పింఛన్ లబ్ధిదారులు వెరిఫికేషన్ ప్రక్రియకు సహకరించాలని కోరారు.

# ఏఐకేఎంఎస్ జాతీయ 4.వ మహాసభల పోస్టర్‌ల విడుదల

రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి.

అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్):

**సెప్టెంబర్24,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జనకాపూర్ లో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో జాతీయ 4వ మహాసభల పోస్టర్లను విడుదల వేసిన ఏఐకేఎంఎస్ జిల్లా కన్వీనర్ రత్నం పోషన్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ 4వ మహాసభలను నెల 28 29 30 తేదీ రోజున ఖమ్మం పట్టణంలో జరిగే మహాసభలను విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఏఐకేఎంఎస్ జిల్లా కన్వీనర్ రత్నం పోషన్న మాట్లాడుతూలి వ్యవసాయ రంగం పట్ల కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక విధానాలపై ఈ అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) పోరాటాలను రూపొందించుకోవడం కొరకు జాతీయ మహా సభలను ఖమ్మంలో నిర్వహించడం జరుగు తుందని అన్నారు. రైతు,కార్మిక సంక్షేమానికి సమైక్య పోరాటమే శరణ్యం! అన్నారు. శ్రమకు శ్రమ దోపిడీకి గురవుతున్న రైతులు ఎర్రజెండాల సైన్యం నడుమ కదం తొక్కి ఈనెల 28, 29, 30న ఖమ్మంలో జరిగే 4.వ జాతీయ మహాసభలలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయల ని అన్నారు. చెన్నూరు ప్రాంత రైతులు అధిక సంఖ్యలో కదిలి వెళ్లాల ని అన్నారు. చెమట చిందించి దేశానికి అన్నం పెట్టే రైతు, సమాజ పురోగతికి వెన్నెముకగా నిలిచే కార్మికుడి హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్), సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఖమ్మంలో సమరభేరి మోగించాలని అన్నారు.రైతు, వ్యవసాయ కార్మికులు పేద కుటుంబం ఎదుర్కొంటున్న సమస్య లను పాలకులు విస్మరించరాదన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబా టు ధర లభించకపోతే కుంభాలను ఎలా పోషించుకోవాలని దుయ్య బట్టారు. రైతులు ఆవేదన చెందుతూ ఆందోళనలో ఉన్నారని అన్నా రు. ఉపాధి అవకాశాలు తగ్గితే కూలీ కుటుంబాల జీవనం ప్రశ్నార్థ కంగా మారుతుం దని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం సాధించిన హక్కులు, చట్టాలను కాపాడుకో వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.దేశవ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. తక్షణమే కరువు సహాయ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ ఉత్పత్తు లకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పంట ఉత్పత్తి వ్యయంపై 50 శాతం కలిపి కనీస మద్దతు ధర నిర్ణయిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించాలని కోరారు.రైతుల రుణ మాఫీ, పంట రుణాలు, ప్రకృతి వైపరీత్యాల నష్టపరిహారం, పంటల బీమా



వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పథకం పేరు మార్పు, రాష్ట్రాల వాటాను పెంచే చర్యలు వంటి అంశాలు గ్రామీణ పేదల ఉపాధిపై ప్రభావం చూపవచ్చని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించే పథకాలను బలోపేతం చేయాలని కోరారు. అంత్యోదయ పథకం కింద నిరుపేద కుటుంబాలకు అందుతున్న బియ్యం పరిమాణాన్ని తగ్గించే ప్రతిపాదనలు పేద కుటుంబాల ఆహార భద్రతపై ప్రభావం చూపుతా యని అన్నారు నిరుపేదలకు అందుతున్న 35 కిలోల బియ్యం విధానాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లు--2025పై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ రంగంలో రాష్ట్రాల హక్కులు పరిరక్షించాల్సిన అవ సరం ఉందన్నారు. స్మార్ట్ మీటర్లు, ముందస్తు చార్జీలు, క్రాస్ సబ్సిడీ వంటి అంశాలు సామాన్య వినియోగ దారులు, రైతులపై ప్రభావం చూపకుండా చూడాలని కోరారు. తెలంగాణలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరాను కొనసాగించాలని, భవిష్యత్తులో వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేసి రైతులపై అదనపు భారం మోపే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే చర్యలను అడ్డుకోవాలని కోరారు.ప్రజా, కార్మిక, రైతు హక్కుల పరిరక్షణ కోసం రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, పేదలు, ప్రజలు కలసి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ప్రజల జీవన భద్రత, రైతుల పంటకు గిట్టుబాటు, కార్మికుల ఉపాధి, పేదల సంక్షేమం కోసం సాగించే ప్రజా ఉద్యమాల్లో ఐక్యతే ప్రధాన బలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు పోలి సంఘం (ఏఐకేఎంఎస్) మండల నాయకులు కానజీ వీరన్న,పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, ఇప్పు జిల్లా నాయకులు బండారి తిరుపతి, ఏఐకేఎంఎస్ నాయకులు రాపల్లి రాజన్న, రవి, సంజీవ్, జాడే విలాస్, అలిక్ బాయ్, పులి రాజన్న, జాడే తిరుపతిలి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వైద్య చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 1,0000/లక్ష రూపాయల ఎల్ఓసి ను ఆఫ్సానా బేగం కు అందజేసిన సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు

**సెప్టెంబర్24,సిర్పూర్-టి కానిస్టెన్సి కరస్పాం డెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం నాగం పేట గ్రామానికి చెందిన అప్సాన బేగంకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లక్ష రూపాయల ఎల్ఓసి మంజూరు చేయడం జరిగిందని సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు అన్నారు.సిర్పూర్(టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు మాట్లాడుతూ.... నిరుపేదలకు మెరుగైన ఆరోగ్య చికిత్సల కొరకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎల్ ఓ సి మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.అందులో భాగంగానే నగర్ మండలం నాగంపేట గ్రామానికి చెందిన అప్సానా బేగం కు మెరుగైన ఆరోగ్య చికిత్స కోసమై సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన లక్ష రూపాయల ఎల్ఓపిని హైదరాబాద్ లోని ప్రఖ్యాత నేమ్స్ ఆస్పత్రిలో అప్సనా బేగం కు మంజూరైన లక్ష



రూపాయల లెటర్ ఆఫ్ క్రెడిట్ ను అందజేశానని సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు తెలిపారు.


# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**మంచిర్యాల, 24,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** జిల్లాలో కొనసాగుతు న్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అధికారులను ఆదేశించారు. గురువారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో గృహ నిర్మాణ శాఖ పీడీ, డీఈఈలు, ఏఈలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రస్తుత పరిస్థితి, వివిధ నిర్మాణ దశలు, ఇండ్లను త్వరగా పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో, జిల్లాలో 2,547 ఇందిరమ్మ ఇండ్లను చివరి దశ వరకు పూర్తి చేయాల్సిన లక్ష్యం నిర్దేశించినట్లు తెలిపారు. దసరా పండుగలోపు నిర్దేశిత లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేసేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించా లని సూచించారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు, లబ్ధిదారులతో సమన్వయం చేసుకుంటూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించా రు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యపై వెంటనే స్పందించిన కౌన్సిలర్



**మంచిర్యాల, 24,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** చెన్నూర్ మున్సిపాలి టీ పరిధిలోని 7వ వార్డు కొత్తగూడెం కాలనీ లైన్ వన్‌ఫేస్, శ్రీనగర్ కాలనీలోని వన్‌ఫేస్ స్ట్రీట్ లైట్లు వెలగడం లేదని కాలనీ వాసులు చరవాణి ద్వారా కౌన్సిలర్ కొప్పుల ప్రభాకర్‌కు సమాచారం అందించారు. దీంతో ఆయన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. సంబంధిత సిబ్బందికి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్‌ఆఫ్‌లో ఉండటంతో, విద్యుత్ వ్యవస్థపై అవగాహన ఉన్న కౌన్సిలర్ ప్రభాకర్ స్వయంగా కొత్తగూడెం కాలనీ లైన్‌కు వెళ్లి ఫ్యూజ్ సెట్ చేసి స్ట్రీట్ లైట్లు వెలిగేలా చేశారు. అదేవిధంగా శ్రీనగర్ కాలనీలో స్ట్రీట్ లైట్లు వెలిగించేందు కు ప్రయత్నించగా ఎంసీబీ పదేపదే ట్రిప్ అవుతుండటంతో సమస్యను పరిశీలించారు. వర్షం కారణంగా చెట్లు తడిసి విద్యుత్ తీగలకు తగులుతున్నట్లు గుర్తించి, చెట్టు కొమ్మలను కర్రతో తొలగించేలా చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ఎంసీబీ మళ్లీ ట్రిప్ అవుతుండటంతో సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు శు క్రవారం సంబంధిత సిబ్బందితో కలిసి పునరుద్ధరణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. వార్డు ప్రజలకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని, సమస్య పరిష్కారానికి ప్రజలు సహకరించాలని కౌన్సిలర్ కొప్పుల ప్రభాకర్ కోరారు.

# 12వ జేబీసీసీఐ ఏర్పాటుకు కీలక మలుపు

## సెప్టెంబర్ 24 న సీపీఎస్ఈల సీఎండీలతో డీపీఈ కీలక సమావేశం

## అధికారుల పే అప్‌గ్రేడేషన్‌పై అభ్యంతరాల నేపథ్యంలో నిలిచిన ప్రతిపాదన

**మంచిర్యాల, 24,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** కోల్ ఇండియాలో 12వ జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ ది కోల్ ఇండస్ట్రీ (జేబీసీసీఐ--12) ఏర్పాటు ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల (సీపీఎస్ఈ) సీఎండీలతో డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (డీపీఈ) సెప్టెంబర్ 24న నిర్వహిస్తున్న సమావేశం నిర్ణయాలపై జేబీసీసీఐ--12 ఏర్పాటు ప్రక్రియ ముందుకు సాగడంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.జేబీసీసీఐ--12 ఏర్పాటుకు అనుమతి కోరుతూ బొగ్గు మంత్రిత్వ శాఖకు పంపాల్సిన ప్రతిపాదన లేఖను కోల్ ఇండియా యాజమాన్యం ప్రస్తుతానికి తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం. సెప్టెంబర్ 24న జరిగే కీలక సమావేశంలో అధికారుల వేతన సవరణ అంశంపై స్పష్టత వచ్చిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని యాజమాన్యం భావిస్తున్నట్లు తెలుస్తోంది.అధికారుల పే అప్‌గ్రేడేషన్‌పై డీపీఈ అభ్యంతరం కోల్ ఇండియా అధికారులు వేతన శ్రేణుల సవరణకు సంబంధించి తీసుకున్న నిర్ణయంపై డీపీఈ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ముఖ్యంగా ఈ--1 నుంచి ఈ--7 కేడర్ అధికారుల వేతనాల్లో చేసిన మార్పులపై డీపీఈ నిబంధనలను ప్రస్తావించినట్లు తెలుస్తోంది.ప్రత్యేకంగా ఈ--6, ఈ--7 గ్రేడ్ అధికారులను రూ.1.20 లక్షల నుంచి రూ.2.80 లక్షల వేతన శ్రేణిలోకి తీసుకురావడం 2017లో కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన పే స్ట్రక్చర్‌కు అనుగుణంగా లేదని డీపీఈ పేర్కొన్నట్లు సమాచారం. ఈ సవరించిన వేతన శ్రేణులపై వివరణతో పాటు అనుసరణ




నివేదికను సమర్పించాలని సంబంధిత మంత్రిత్వ శాఖను డీపీఈ కోరినట్లు తెలుస్తోంది.కార్మికుల కొత్త వేతన ఒప్పందంపై ప్రభావం ప్రస్తుతం అమల్లో ఉన్న జేబీసీసీఐ--11 వేతన ఒప్పందం గడువు జూన్ 30తో ముగిసింది. దీంతో బొగ్గు గని కార్మికులకు తదుపరి వేతన ఒప్పందం కోసం జేబీసీసీఐ--12 ఏర్పాటు అత్యంత కీలకంగా మారింది.అయితే కోల్ ఇండియా అధికారుల వేతన సవరణ అంశంపై కేంద్ర స్థాయిలో స్పష్టత రావాల్సి ఉండటంతో జేబీసీసీఐ--12 ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియలోనూ జాప్యం ఏర్పడుతున్నట్లు కార్మిక వర్గాల్లో చర్చ జరుగుతోంది.అధికారుల పే అప్‌గ్రేడేషన్‌పై కేంద్రం నుంచి వచ్చే నిర్ణయం అనంతరం జేబీసీసీఐ--12 ఏర్పాటు విషయంలో కోల్ ఇండియా యాజమాన్యం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దీంతో సెప్టెంబర్ 24న జరిగే



సమావేశం అధికారుల వేతన సవరణతో పాటు లక్షలాది మంది బొగ్గు గని కార్మికుల తదుపరి వేతన ఒప్పంద ప్రక్రియకు కూడా ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఎన్నికల కమిషన్ నిర్ణయాలు ఏకపక్షంగా కాదు.. మెజారిటీ అభిప్రాయంతోనే ఉండాలి

ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

**మంచిర్యాల, 24,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** ఎన్నికల కమిషన్ పనితీరు, ఓటర్ల జాబితాల వ్యవహారంపై ఇటీవల వెలుగులోకి వచ్చిన అంశాలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ అన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, రాజ్యాంగబద్ధత అత్యంత కీలకమన్నారు.ఇటీవల ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురించిన పరిశోధనాత్మక కథనం ప్రకారం, ముగ్గురు సభ్యులతో కూడిన కేంద్ర ఎన్నికల కమిషన్‌లోని ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో కమిషన్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు, జారీ చేసిన ఆదేశాలపై అధికారికంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు నివేదించింది.2023లో అమల్లోకి వచ్చిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్ల నియామకం, సేవా నిబంధనలు, పదవీకాల చట్టంలోని సెక్షన్ 18 ప్రకారం కమిషన్ వ్యవహారాలను సాధ్యమైనంత వరకు ఏకగ్రీవంగా నిర్వహించాలి. సభ్యుల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్న సందర్భంలో మెజారిటీ అభిప్రాయం ప్రకారం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.ఈ నేపథ్యంలో ఎంపీ గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ వంటి రాజ్యాంగబద్ధ సంస్థ నిర్ణయాలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఓటు హక్కుకు సంబంధించిన ఏ అంశంలోనైనా అనుమానాలకు తావులేకుండా వ్యవస్థ పనిచేయాలని సూచించారు."రాజ్యాంగం కల్పించిన వ్యవస్థను, ఓటు హక్కును కాపాడేందుకు మేము పోరాడుతాం. ఓట్ల చోరీపై కూడా ప్రజల తరఫున ప్రశ్నిస్తాం. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉండేలా పారదర్శకత, సమిష్టి నిర్ణయ ప్రక్రియ ఉండాలి" అని వంశీ కృష్ణ స్పష్టం చేశారు.ఎన్నికల కమిషన్‌లో అంతర్గతంగా అభ్యంతరాలు నమోదైనట్లు వచ్చిన నివేదికలు ఈ అంశంపై చర్చకు దారితీశాయి. అయితే, ఈ ఆరోపణలపై ఎన్నికల కమిషన్ స్పందిస్తూ, గత ఏడాది కాలంలో కమిషన్ తీసుకున్న నిర్ణయాలన్నీ పూర్తి కమిషన్ ఏకగ్రీవ నిర్ణయాలేనని, అభిప్రాయ భేదాలు, సూచనలు నిర్ణయ ప్రక్రియలో సాధారణ భాగమని స్పష్టం చేసిందన్నారు.ప్రజాస్వామ్యానికి బలం ప్రజల ఓటు హక్కేనని, ఆ ఓటు హక్కు విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా రాజ్యాంగ విలువలను, ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీ స్పష్టం చేశారు.



## వర్షంలోనూ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన రామగుండం సీపీ



**గోదావరిఖని, 24,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా గోదావరిఖని గోదావరి నది వంతెన వద్ద చేపట్టిన నిమజ్జన ఏర్పాట్లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్., వర్షాన్ని సైతం లెక్కచేయకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.వర్షం కురుస్తున్న సమయంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, గోదావరిఖని ఏసీపీ రమేష్ తదితర అధికారులతో కలిసి నిమజ్జన ప్రాంతాన్ని సీపీ సందర్శించారు. నిమజ్జన ప్రక్రియ, బందోబస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా వర్షాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు, పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని, నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.భక్తులు, వినాయక మండపాల నిర్వాహకులు కూడా పోలీసుల సూచనలను పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు సహకరించాలని సీపీ అంబర్ కిషోర్ ఝా కోరారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా వాతావరణంలో జరుపుకోవాలి

**జిల్లా ఎస్పీ నితికా పంత్,ఆదేశాల మేరకు డీఎస్పీ వహీదుద్దీన్ సూచనతో**

**కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్:బి**



**సెప్టెంబర్24,సిర్పూర్-టి కానిస్టేన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమరం భీం ఆసిఫాబాద్ సిర్పూర్ (టి)లో వినాయక నిమజ్జనల సందర్భంలో జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఆదేశాల మేరకు సిర్పూర్ కాగజ్నగర్ డిఎస్పి వహీదోద్దీన్ సూచన అనుసారం కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, ఆధ్వర్యంలో సిర్పూర్(టి) ఎస్ఐ, డి.సాగర్, చింతల మానేపల్లి ఐఎస్. కమలాకర్, బెజ్జూర్ ఎస్సై విజయ్ కుమార్ లతో కలిసి 50 మంది పోలీస్ సిబ్బందితో మంగళవారం ఫ్లగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమము సిర్పూర్(టి)పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ మీదుగా,పెట్ మహిళ చేరుకొని,డౌనల్ ఏరియాలోని జై భీమ్ నగర్ లోని అంబేడ్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. అనంతరం కౌటాల సిఐ సంతోష్ కుమార్ వినాయక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో పోలీసు వారి సూచనలు పాటిస్తూ పోలీసులకు సహకరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా భక్తిశ్రద్ధలతో జరుపు కోవాలని పోలీసులనీ అమ్మ నిబంధనల పై వివరించి విశ్లేషించి కులుప్తముగా అవగాహన కల్పించారు అనంతరం కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. ఊరేగింపులలో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని అన్నారు. పోలీస్ సిబ్బందికి సహకరించా లని సూచించారు. నిమజ్జనం ప్రదేశాల వద్ద పోలీసుల సూచనలు పాటించాలని అన్నారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా కార్యచరణ చేయాలని ఆదేశించారు. గణేష్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. మద్యం సేవించి ర్యాలీలో పాల్గొని అవాంఛనీయ ఘటనలకు కారణ మయ్యే వారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీసుల సూచనలను నిబంధనలను పాటిస్తూ జరుపుకోవాలని సిఐ సంతోష్ కుమార్ స్పష్టం చేశారు.

# ఆర్టిఐ కార్యకర్త ఆర్ఎంపి వైద్యుడు మొహమ్మద్ అజీమ్ జ్ఞాపకార్థం

**ఆర్ఎంపి,పిఎంపి, సమాచార హక్కు రక్షణ చట్టం ఆధ్వర్యంలో పేషెంట్లకు పండ్లు పంపిణీ**




**సెప్టెంబర్24,సిర్పూర్-టి కాన్సెన్సీ రెస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని కాగజ్నగర్ మండలం పట్టణంలోని ఎల్లాగౌడ్ తోట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఆర్.టి.ఐ. కార్యకర్త, ఆర్.ఎం.పి. వైద్యుడు మహమ్మద్ అజీమ్ జ్ఞాపకార్థంగా ఆర్.ఎం.పి., పి.ఎం.పి. కాగజ్నగర్ మండల అధ్యక్షులు తౌటం శ్రీనివాస్, స.హ. రక్షణ చట్టం--2005 కొముురం భీం జిల్లా అధ్యక్షులు వంగరి ప్రవీణ్ ఆధ్వర్యంలో పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది ఇదే రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో మహమ్మద్ అజీమ్ మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులతో పాటు, ఆయనను నమ్ముకున్న ప్రజలకు తీరని లోటు ఏర్పడిందని అన్నారు. వైద్యుడిగా ప్రజలకు సేవలందించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయన ముందుండే వారని అన్నారు. ఆర్టిఐ కార్యకర్తగా అవినీతికి వ్యతిరేకంగా ఎంతో పోరాడారని గుర్తు చేశారు. అజీమ్ ఆకస్మిక మరణం ఎంతో బాధాకరమని, ఆయన ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, ఆయన జ్ఞాపకార్థంగా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. అజీమ్ ఆశయ సాధన ప్రజల అభివృద్ధి, పారదర్శకత, జవాబుదారితనం ప్రభుత్వ పాలన, రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు వారి సోదరుడు ఆర్టిఐ కార్యకర్త మహమ్మద్ అష్రఫ్ చేస్తున్న పోరాటానికి తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స.హ రక్షణ చట్టం 2005 కోమురం భీం జిల్లా ముఖ్య సలహాదారు రాంటెంకి కృష్ణ, సిర్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు మాదాస్ నాగేష్, కాగజ్నగర్ మండల అధ్యక్షులు కదారి శ్రీనివాస్, దుర్గం సంతోష్, గగన్ రాయ్, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గిరిజన గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి


**పరిష్కరించాలని సూచించిన ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా కార్యదర్శి బి.ఆదిత**

**7 గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న , బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్, టవర్ సమస్యల పై:**

**రత్న కుమార్ కు వినతి పత్రం సమర్పించి పరిచరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచన:**

**జియో సిగ్నల్స్ పై రాష్ట్ర అధికారులతో మాట్లాడి సేవలు ప్రారంభించేలా కృషి చేస్తా ప్రజలకు హామీ:**

**జాతీయ కాంగ్రెస్ మహిళా కార్యదర్శి అదిత:**









**సెప్టెంబర్24,,సిర్పూర్-టి కానిస్టేన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొముురం భీం ఆసిఫాబాద్ సిర్పూర్ (టి)నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఈనెల 15వ తేదీ రోజున జిల్లా కలెక్టర్ కె.హరిత దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించాలని చర్చించిన ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా కార్యదర్శి బి ఆదిత. 16వ తేదీ ఆదివాసి గిరిజన గ్రామాలైన పెద్ద మాలిని అదేవిధంగా సిర్పూర్ (టి) మండలంలోని చిలపల్లి, మేడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 7 గ్రామలను సందర్శించిన జాతీయ కాంగ్రెస్ మహిళా కార్యదర్శి బి.అధిత ఇంటింటి పర్యటనలో భాగంగా పలు సమస్యలను గ్రామస్తులు వీరి దృష్టికి తీసుకురావడంతో అందులో ప్రధాన సమస్య జియో బిఎస్ఎన్ఎల్ మొబైల్స్ సిగ్నల్స్ నెట్వర్క్ టవర్ల సమస్యలు ఉన్నాయని గ్రామస్తులు విన్నవించారు. ఆదివాసి గ్రామస్తుల ప్రజల సమస్యలను విన్న ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా కార్యదర్శి బి.అదిత.బిఎస్ఎన్ఎల్ టవర్ మొబైల్ సిగ్నల్ సమస్యను సంబంధిత శాఖ అధికారి రత్న కుమార్ ను స్వయంగా కలిసి వెంటనే బిఎస్ఎన్ఎల్ టవర్ ను నిర్మించి సిగ్నల్ సమస్య లేకుండా చూడాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అదే విధంగా జీఓ టవర్లకు సిగ్నల్ వెంటనే ప్రారంభించేందుకు జియో రాష్ట్ర అధికారు లతో మాట్లాడి త్వరలో జియో సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపటం జరుగుతుందని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఆదివాసి గిరిజన మారుమూల గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళ కార్యదర్శి బి. అధిత కు గిరిజన గ్రామాల ఆదివాసి ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆయుర్వేదానికి పూర్వ వైభవం

హైదరాబాద్

ప్రాచీన భారతీయ వైద్య విధానమైన ఆయుర్వేదానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పూర్వ వైభవం తీసుకొస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. నాంపల్లిలోని ఫ్యాప్సీ భవన్‌లో బీజేపీ మెడికల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ ఆయుర్వేద దే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ.. ఆయుర్వేదం భారతదేశ ప్రాచీన వైద్య సంప్రదాయమని పేర్కొన్నారు. గతంలో దేశాన్ని పాలించిన మొఘలులు, బ్రిటిష్ పాలకులు ఆయుర్వేద వైద్య విధానాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. అయితే ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో ఆయుర్వేదానికి దేశవ్యాప్తంగా గుర్తింపు పెరుగుతోందని తెలిపారు. ఆయుర్వేద వైద్యం ద్వారా అనేక దీర్ఘకాలిక వ్యాధులకు ఉపశమనం లభిస్తోందని రామచందర్‌రావు పేర్కొన్నారు. ప్రజలకు ఆయుర్వేదంపై మరింత అవగాహన కల్పించడంతోపాటు, సంప్రదాయ వైద్య విధానాలను ఆధునిక పరిశోధనలతో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశం నుంచి ఆయుర్వేద ఉత్పత్తుల ఎగుమతులు 20 శాతం పెరిగినట్లు ఆయన గుర్తుచేశారు. ఆయుర్వేద వైద్య విధానం, ఔషధ ఉత్పత్తుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఈ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తోందన్నారు. అనంతరం ఆయుర్వేద రంగంలో విశేష సేవలందిస్తున్న పలువురు వైద్యులను రామచందర్‌రావు ఘనంగా సన్మానించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక పక్షపాతి ప్రభుత్వం

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక పక్షపాతి ప్రభుత్వం అని, వారి సమస్యలను ఒకొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తుందని అల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ తెలిపారు. హైదరాబాద్ గోషామహల్ లో జలమండలి గుర్తింపు కార్మిక సంఘం తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయాన్ని తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డితోకలిసి మధు యాష్కీ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఇందులో భాగంగానే కోటి మంది కార్మికులకు కనీస వేతనాలను అమలులోకి తీసుకవచ్చిందని చెప్పారు. ఇప్పటికే జలమండలి కార్మికుల సమస్యలను పరిష్కరించడంతోపాటు అదేవిదంగా ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కరానికి కృషి చేస్తుదని చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, త్వరలో జరగనున్న ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ గెలిపించాలని మధు యాష్కీ గౌడ్ కోరారు. మొగుళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ జలమండలి కార్మికులకు అండగా ఉన్నట్లే ఇతర కార్మికుల సమస్యలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని తెలిపారు.

## మరో ప్రవేట్ ఘోర బస్సు ప్రమాదం.. 9 మంది సజీవ దహనం

యూపీలోని గ్రేటర్ నోయిడా యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై గురువారం వేకువజామున ఘోర ప్రమాదం జరిగింది. ఢిల్లీ నుంచి మహోబా వెళ్తున్న ఒక ప్రైవేట్ స్లీపర్ టూరిస్ట్ బస్సులో హఠాత్తుగా మంటలు చెలరేగడంతో కనీసం 9 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో ప్రయాణికులంతా నిద్రలో ఉండటంతో ప్రాణనష్టం పెరిగింది. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నా

## హయత్‌నగర్‌లో కల్తీ అల్లం - వెల్లుల్లి పేస్ట్ కలకలం 730 కిలోలు సీజ్

హయత్‌నగర్‌లోని అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారీ యూనిట్‌పై ఓ-ఈయా, నాౠ ఎల్బీనగర్, హయత్‌నగర్ పోలీసులు సంయుక్తంగా దాడి చేశారు. అపరిశుభ్ర పరిస్థితుల్లో తయారవుతున్నట్లు అనుమానిస్తున్న సుమారు 730 కిలోల కల్తీ పేస్ట్‌తో పాటు గుర్తుతెలియని ద్రావణం, ఫుడ్ కలర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో ఒకరిని అదుపులోకి తీసుకుని హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పేస్ట్ తయారీలో స్వాధీనం చేసుకున్న ద్రావణం, ఫుడ్ కలర్ వినియోగంపై దర్యాప్తు కొనసాగుతోంది.

## వర్షంలోనూ వినాయక నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ నితికా పంత్,

ప్రశాంతంగా కొనసాగుతున్న గణేష్ నిమజ్జన కార్యక్రమం

కుమురం భీమ్ ఆసిఫాబాద్

వినాయక నిమజ్జనోత్సవాల సందర్భంగా కాగజ్‌నగర్ పెద్దవాగు, ఆసిఫాబాద్ పెద్దవాగు వద్ద చేపట్టిన నిమజ్జన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ నితికా పంత్, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. వర్షం కురుస్తున్న సమయంలోనూ నిమజ్జన ప్రాంతాలను సందర్శించిన జిల్లా ఎస్పీ, నిమజ్జన ప్రక్రియ, పోలీస్ బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను పరిశీలించారు. వర్షాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని, భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులు, వినాయక మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, భద్రతా నిబంధనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా ఎస్పీ నితికా పంత్, కోరారు. ప్రస్తుతం జిల్లాలో గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగుతోందని, ప్రజల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ అన్ని విధాలుగా చర్యలు చేపట్టిందని ఎస్పీ తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి

శ్రీకాకుళం

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉండాలని గురువారం ఉదయం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఆదేశించారు. భారీ వర్షాల, గాలులు కారణంగా రహదారులపై నేలకొరిగిన చెట్లు, ఇతర అడ్డంకులను యుద్ధప్రాతిపదికన తొలగించి, ఎక్కడా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులపై నీరు నిలిచిన ప్రాంతాలు, ప్రమాదకర ప్రదేశాలను గుర్తించి వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరి ప్రజలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైతే అక్కడి ప్రజలను ముందస్తుగా పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఇప్పటికే పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు మంచినీరు, ఆహారం, విద్యుత్, వైద్యం తదితర మౌలిక సదుపాయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలని తెలిపారు.

## ఈ నెల 25న నామినేషన్ల పరిశీలన

**జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ**



**సెప్టెంబర్24,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ ఏర్పాటులో భాగంగా అందిన నామినేషన్లను ఈ నెల 25వ తేదీన పరిశీలించడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటులో 15 మంది సభ్యుల ఎంపిక కొరకు గురువారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరిగిందని, 25వ తేదీన నిబంధనల ప్రకారం నామినేషన్లు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.

## పోక్సో కేసు నిందితుడికి షూరిటీ ఇచ్చిన ఇద్దరికి మూడు నెలల జైలు శిక్ష

**నిందితుడు కోర్టుకు హాజరు కాకపోవడంతో షూరిటీలపై చర్యలు**

**ఒక్కొక్కరు రూ.25 వేల చొప్పున రూ.50 వేల పూచీక త్తుతో బెయిల్‌కు షూరిటీ**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే. ప్రభాకర్ రావు తీర్పు**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24,(ప్రజా జ్యోతి)** పోక్సో కేసులో నిందితుడికి బెయిల్ కోసం షూరిటీ లీగా ఉన్న ఇద్దరు వ్యక్తులకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కే. ప్రభాకర్ రావు మూడు నెలల జైలు శిక్ష విధించినట్లు టూటౌన్ కోర్టు డ్యూటీ అధికారి సయ్యద్ తాజుద్దీన్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. గత సంవత్సరం అక్టోబర్ 5న ఆదిలాబాద్ పట్టణా నికి చెందిన ఫయాజ్ వాజిద్ ఖాన్ ఏ మహమ్మద్ ఫయా జ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు కాగా, అక్టోబర్ 6న ఆదిలాబాద్ టూ టౌన్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడు కోర్టులో బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా, ఆదిలాబాద్ గ్రామీణ మండలం అశోద గ్రా మానికి చెందిన పార్చకి జ్యోతిరామ్,గేడం నగేష్‌లు ఒక్కొక్కరు రూ.25 వేల చొప్పున మొత్తం రూ. 50 వేల పూచీకత్తుతో షూరి టీలుగా ఉన్నారు. బెయిల్ పై విడుదలైన అనంతరం నిందితుడు కోర్టుకు హాజరు కాకపోవడంతో కోర్టు నాన్ బె యిలబుల్ వారెంట్ (ఎన్ బి డబ్ల్యు) జారీ చేసింది. అనంతరం అతనికి షూరిటీలుగా ఉన్న ఇద్దరు వ్యక్తులపై కోర్టు చర్యలు చేపట్టింది. గురువారం కోర్టు డ్యూటీ అధి కారి సయ్యద్ తాజుద్దీన్ షూరిటీలుగా ఉన్న పర్చాకి జ్యోతి రామ్, గెడం నగేష్‌లను హా జరు పరచగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే. ప్రభాకర్ రావు మూడు నెలల జైలు శిక్ష లేదా రూ.25 వేల జరిమానా విధించారు. అయితే ఇద్దరూ జరిమానా చెల్లించే స్తోమత లేకపోవడంతో, మూడు నెలల జైలు శిక్ష విధించి జిల్లా జైలుకు తరలించినట్లు టూటౌన్ కోర్టు డ్యూటీ అధికారి సయ్యద్ తాజుద్దీన్ తెలిపారు. తెలియని నిందితులకు జామీ నుదారులుగా వ్యవహరించి జైలు నుండి విడుదలకు సహకరించిన షూరిటీలపై న్యాయస్థానం ద్వారా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. జైలు నుండి విడుదలైన నిందితు లు న్యాయస్థానం ఎదుట వాయిదా ప్రకారం హాజరు పరిచే బా ధ్యత షూరిటీ వ్యక్తులపైఉంటుందన్నారు. ఈ కేసులో చాకచక్యం గా వ్యవహరించిన రెండవ పట్టణ సీఐ కె నాగరాజు, పబ్లిక్ ప్రాసి క్యూటర్ సంజయ్ వైరా గేరే, కోర్టు డ్యూటీ అధికారి సయ్యద్ తా జుద్దీన్‌లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ అభినందించారు